


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




4

**మత్స్యకారుల ఆచూకీ లభ్యత**

- సీఎం చంద్రబాబు హర్షం
- స్వస్థలాలకు చేరేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశం

# జనవరి 1నుంచి 'సంజీవని'

**కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ**

**ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం**

**వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

2





ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించనున్న శాసనసభ నమూనాను ప్రభుత్వానికి వివరిస్తున్న నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధి

## ప్రపంచస్థాయి ప్రమాణాలతో అసెంబ్లీ భవనం

- రాష్ట్ర చరిత్ర, కళా వారసత్వం ఉట్టిపడేలా నిర్మాణం
- నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్‌తో కీలక చర్చలు

5

అమరావతి శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తోంది. ఆధునిక వాస్తుశిల్పం, తెలుగు సంస్కృతి–వారసత్వాల సమ్మేళనంగా భవన రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ప్రతినిధులతో కీలకాంశాలపై బుధవారం ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. సాంకేతిక సౌకర్యాలు, భద్రత, మీడియా వసతులు, ప్రజాప్రతినిధుల కార్యాలయాలు, సుస్థిర నిర్మాణ విధానాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా, తెలుగు సంస్కృతికి అద్దంగా, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలకు చిరునామాగా శాసనసభ భవనాన్ని తీర్చిదిద్దాలని ఉన్నతస్థాయి సమావేశం నిర్ణయించింది.

## మంగళగిరిలో మోడల్ రైతు బజార్

- రూ.18 కోట్లతో 5.9 ఎకరాల్లో నిర్మాణం
- నేడు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన

మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద రిటైల్ అండ్ హోల్ సేల్ ఆధునిక వెజిటబుల్ మార్కెట్ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు.

4



**జగన్ ప్రెస్‌మీట్ అంతా అబద్ధాలమయం**

## పచ్చి అబద్ధాలకోరు!



6

- పనిచేసే కూటమి ప్రభుత్వంపై రాళ్లు వేయడమే
- నిర్మాణాత్మక సలహా ఒక్కటీ లేదు..
- తన అసమర్థతను కూటమికి ఆపాదించే కుట్ర
- చెప్పిన అబద్ధమే వందసార్లు చెబుతున్నది అందుకే
- నిజానికి.. రైతులను నిండా ముంచింది జగనే




ముంబయిలో ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 అవార్డును కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ నుంచి స్వీకరిస్తున్న హెరిటేజ్ ఈడీ నారా బ్రాహ్మణి

## నేను సంరక్షకుడిని మాత్రమే

**హెచ్చార్డీలో అప్పగించిన బాధ్యతలను మెరుగైన స్థితికి తీసుకెళ్లడమే లక్ష్యం**

**స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ... పెట్టుబడుల ఆకర్షణలో మా సక్సెస్ ఫార్ములా**

**రేపటితరం గర్వపడేలా అమరావతి చరిత్ర సృష్టించబోతోంది**

**ప్రపంచం మెచ్చే మోడల్‌ను ఏపీలో సృష్టించాలనేది మా లక్ష్యం**

**ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 అవార్డును అందుకున్న నారా బ్రాహ్మణి**

**కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా స్వీకారం**

3


## కొండలమధ్య జలనిధి

- సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల..
- మూడు గ్రామాల మధ్య నల్లమలసాగర్
- సొరంగాలనుంచి నల్లమలసాగర్‌కు..
- కాలువల ద్వారా పొలాలకు జలప్రవాహం




7

# జనవరి 1నుంచి 'సంజీవని'



- కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ
- ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం
- వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

### డేటా గోప్యత, భద్రతకు ప్రాధాన్యం

సమీక్షలో సీఎం మాట్లాడుతూ... 'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతోపాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్ధవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి" అని ఆదేశించారు.

### వ్యాధుల నియంత్రణకు దోహదం

కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతంమంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ కుమార్తె త్రిలోక్య వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. వధూవరులు త్రిలోక్య - ప్రభాస్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీ నేత వసంతకుమార్ కుటుంబానికి సీఎం భరోసా


**- కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించిన చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): చిత్తూరు జిల్లా టీడీపీ నాయకుడు చెరుకూరి వసంతకుమార్ కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 53 ఏళ్ల వసంత్ కుమార్ ఆగస్టు 24న గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. పార్టీకి 25 ఏళ్లుగా సేవలందించిన వసంతకుమార్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పూర్తి అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో సేవలందించిన వసంత్‌కుమార్ మృతి బాధాకరమన్నారు. కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటాయని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చంద్రబాబు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. చిత్తూరు నియోజకవర్గంలో పార్టీకి వసంత్‌కుమార్ చేసిన సేవలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు



చేసుకున్నారు. పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా, జిల్లా అధికార ప్రతినిధిగా, కార్పొరేటర్‌గా ఆయన పనిచేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి బాసటగా నిలుస్తామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## ముస్లిం సోదరులకు 'మిలాద్ - ఉన్ - నబీ' శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): సర్వమానవాళి శ్రేయస్సు కోసం, శాంతిని నెలకొల్పేందుకు కృషిచేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భక్తిభావాన్ని ప్రదర్శించారు. 'మిలాద్ – ఉన్ – నబీ'ని పురస్కరించుకుని ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. సాటివారిపట్ల ప్రేమ, దయను కలిగి ఉంటూ... శాంతియుత సమాజాన్ని నెలకొల్పడానికి జీవితకాలం కృషిచేసిన ప్రవక్త జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

### మంత్రి లోకేష్ శుభాకాంక్షలు



మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరుపుకునే మిలాద్–ఉన్–నబీ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మంత్రి నారా లోకేష్ శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రవక్త చూపిన దయ, నిరాడంబరత, మానవ సేవ మార్గంలో పయనిద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## కోదాడ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం



అమరావతి (చైతన్య రథం): తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి ఏలూరు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు–కంటైనర్ ఢీకొనడంతో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన పలువురు మృతిచెందగా...మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షత గాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించేలా తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

### మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

కోదాడ దగ్గర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారన్న ఘోర విషాద సమాచారంతో మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతికి గురయ్యారు. దుర్ఘటనలో అశువులు బాసిన మృతులకు నివాళి అర్పిస్తూ.. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.?

## సీపీఎం నేత మధు సతీమణి మృతిపట్ల సీఎం సంతాపం

అమరావతి (చైతన్య రథం): సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ పి మధు సతీమణి, ఐద్వా నాయకురాలు సుమతి అకాల మరణంపట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మహిళా హక్కుల సాధనకు, సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతికి ఐద్వా నాయకురాలి గా సుమతి సేవలందించారని సీఎం చంద్రబాబు అన్నారు. మరణానంతరం కూడా ఆమె పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించాలని కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమన్నారు. సుమతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చైతన్యరథం

# నేను సంరక్షకుడినే..

- హెచ్చార్డీలో అప్పగించిన బాధ్యతలను మెరుగైన స్థితికి తీసుకెళ్లడమే లక్ష్యం
- స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ... పెట్టుబడుల ఆకర్షణలో మా సక్సెస్ ఫార్ములా
- రేపటితరం గర్వపడేలా అమరావతి చరిత్ర సృష్టించబోతోంది
- ప్రపంచం మెచ్చే మోడల్‌ను ఏపీలో సృష్టించాలనేది మా లక్ష్యం
- ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 అవార్డును అందుకున్న నారా బ్రాహ్మణి
- కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా స్వీకారం




ముంబాయ్ (చైతన్య రథం): భారతదేశంలో అత్యంత ప్రతిభావంతులైన యువ నాయకులు, చేంజ్ మేకర్లు, బిజినెస్ మైండ్స్‌కు ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 పేరిట ముంబాయిలో అవార్డులను ప్రదానం చేసింది. కార్యక్రమానికి కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. దేశంలో డైరీ వాల్యూయాడెడ్ ఉత్పత్తుల్లో ప్రత్యేకత సాధించిన హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నారా బ్రాహ్మణికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఆర్పీఎస్జీ వైస్ చైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలిచ్చారు. దేశంలోని మిగతా రాష్ట్రాలకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ వేగంగా పెట్టుబడుల ఆకర్షణకు రెండు ప్రధాన కారణాలను మంత్రి లోకేష్ విశదీకరించారు. స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ తమ విజయ రహస్యమని తెలిపారు. శాశ్వత్ గోయెంకా అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలు ఇలా ఉన్నాయి.

*శాశ్వత్ గోయెంకా:* ప్రభుత్వ నిర్వహణలో మీరు ఒక డిసిప్లేన్ ఆపరేషన్ తీసుకువస్తున్నారు. మీరు గతంలో అనేకసార్లు పొదుపు గురించి, ప్రతి రూపాయి ఎంత ముఖ్యమో మాట్లాడారు. ఆ ఆలోచన మీకు ఎక్కడి నుంచి వచ్చింది? అది మీరు ప్రభుత్వాన్ని నడిపే విధానాన్ని ఎలా మార్చింది?

*నారా లోకేష్:* వ్యాపారమైనా, రాజకీయాలైనా.. మనం నిర్వహించే సంస్థలకు కేవలం సంరక్షకులం మాత్రమేనని నేను నమ్ముతాను. అదే విధానాన్ని రాజకీయాల్లోనూ అవలంబిస్తున్నాం. ఒక మంత్రిగా నేను ఇక్కడికి వచ్చింది కేవలం మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖకు సంరక్షకుడిగా మాత్రమే. నాకు అప్పగించిన బాధ్యతలను మరింత మెరుగైన స్థితికి తీసుకెళ్లాలన్నదే నా ఆలోచన. గతంలో వ్యాపారంలోనూ ఇదే విధానాన్ని అనుసరించాను. ఇప్పుడు అధికారిక బాధ్యతలోనూ ఇదే విధానంతో ముందుకు వెళ్తున్నాను. మనందరం, ముఖ్యంగా రాజకీయ నాయకులు సంస్థలను నిర్మించే వ్యక్తులుగా ఉండాలని నేను బలంగా నమ్ముతున్నాను.

*శాశ్వత్ గోయెంకా:* ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, రాష్ట్రం కోసం మీరు ఎంతో ప్రతిష్టాత్మకమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. పరిశ్రమలు కూడా దానికి సానుకూలంగా స్పందిస్తున్నాయి. కానీ ప్రస్తుతం ప్రతి రాష్ట్రం పెట్టుబడుల కోసం పోటీ పడుతోంది. ఒక రాష్ట్రంపై వ్యాపార సంస్థలు విశ్వాసం ఉంచాలంటే నిజంగా ఏం కావాలి? ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది ఏమిటి?

*నారా లోకేష్:* దీనికి రెండు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది మేము అనుసరిస్తున్న మూడు 'ఎస్'ల విధానం- స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ. మొదటిది -వేగం. మేము ఎంత వేగంగా పని చేస్తున్నామో ఇక్కడ ఉన్న అనేక పరిశ్రమల ప్రతినిధులు స్వయంగా చూశారు. రెండోది -సర్వీస్. చాలామంది పెట్టుబడిదారులకు వారి పెట్టుబడుల ప్రస్తుతస్థితిపై నేను స్వయంగా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ ఇస్తుంటాను. దాదాపు ప్రతి శనివారం రాత్రి వారికి వ్యక్తిగతంగా మెసేజ్ పంపుతాను. పెట్టుబడిదారులు కోరుకునేది ఇదేనని నేను నమ్ముతున్నాను. మూడోది -పాలసీ స్థిరత్వం. అంటే విధానాల్లో స్థిరత్వం. ప్రభుత్వాలు వస్తాయి, పోతాయి. కానీ పెట్టుబడిదారులు కోరుకునేది స్థిరమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్. మా నాయకత్వం గతంలో తీసుకొచ్చిన విధానాలు రాజకీయ మార్పులను తట్టుకుని నిలబడ్డాయి. ప్రభుత్వాలు మారవచ్చు, కానీ మా విధానాలు మాత్రం కొనసాగుతాయి. ఇది ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టే ఒక కారణం.


రెండో కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సీబీఎన్ అంటే ఒక బ్రాండ్. ఆయనకు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. పెట్టుబడుల కోసం అవసరమైన తలుపులు తెరవగలిగే ముఖ్యమంత్రి ఉండటంవల్ల మా పని సగం సులభమవుతుంది. మిగిలిన సగం నేను సమావేశ మందిరంలోకి వెళ్లినపుడు ఒప్పందాన్ని ఖరారు చేస్తాను. మేమిద్దరం కలిసి ఈవిధంగా పని చేస్తున్నాం. ఈ భాగస్వామ్యమే ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టింది.

*శాశ్వత్ గోయెంకా:* ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నప్పుడు ఒక ప్రత్యేకమైన అవకాశం మీకు ఉంది. మీరు ఆయనతో కలిసి పనిచేస్తున్నారు, అదే సమయంలో ఆయన మీ తండ్రి కూడా. ఈరోజు ఇక్కడ ఉన్న మనలో చాలామంది తమ తండ్రులతో కలిసి పనిచేస్తున్నారు. ప్రభుత్వంపై మీ అభిప్రాయాలు ఆయన అభిప్రాయాల కంటే ఏ విషయంలో భిన్నంగా ఉంటాయి? అలాగే ఆయన నుంచి మీరు నేర్చుకున్న, భవిష్యత్తులో కొనసాగించాలని కోరుకునే విషయం ఏమిటి?

*నారా లోకేష్:* ఇక్కడ ఉన్న రెండో, మూడో, నాలుగో తరానికి చెందిన వ్యాపారవేత్తలందరికీ ఇది వర్తిస్తుంది. ప్రతిరోజూ తీసుకునే నిర్ణయాల విషయంలో మనం మన తల్లిదండ్రులతో విభేదించే సందర్భాలుంటాయి. అయితే నా అభిప్రాయం కుటుంబ వ్యాపారాల్లో ఉన్న యువత తమ కంఫర్ట్ జోన్‌నుంచి బయటకు రావాలి. కొత్తరంగాల్లో, కొత్త వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలి. పరిశోధనపై పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఇది చాలా కీలకం. ఇక్కడే విద్య ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వివిధ ఖండాల్లో ఉన్న సంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య అనుసంధానం కల్పించి, పరిశోధన, కొత్త రంగాల్లో మరింత దృష్టి పెట్టవచ్చు. అది అంతరిక్ష రంగం కావచ్చు, క్వాంటమ్ టెక్నాలజీ కావచ్చు, మెటీరియల్ సైన్సెస్ కావచ్చు -భారతదేశం చేయగలిగేది ఎంతో ఉంది. మనమంతా కలిసి దీన్ని సాధించగలం. ఇక రాష్ట్రం తరఫున నేను కోరేది ఒక్కటే -ఈ మార్పులో మీరు కూడా భాగస్వాములు కండి. మనం వివిధ దేశాలు, వివిధ నగరాల గురించి, అక్కడ జరుగుతున్న మార్పుల గురించి మాట్లాడుతుంటాం.

నేను మీకు అందిస్తున్న వేదిక ఆంధ్రప్రదేశ్. మేము పూర్తిగా పరిపూర్ణంగా ఉన్నామని చెప్పడం లేదు. కానీ మేము చేసే ప్రతి తప్పు నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా ఎలా తీర్చిదిద్దాలి? అనే విషయంలో మీ అభిప్రాయాలను స్వీకరించడానికి, మీతో కలిసి పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

రేపటి భారతదేశం, మన తర్వాత తరం గర్వపడేలా ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి అనే నగరం మరోసారి చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచమంతా చెప్పుకునేలా ఒక మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లో సృష్టించాలనేది మా లక్ష్యం. ఈరోజు ఇక్కడ ఉన్న 40 ఏళ్లలోపు యువతనుంచి నేను కోరేది కూడా ఇదే అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.









చైతన్యరథం



# మంగళగిరిలో మోడల్ రైతు బజార్

- నేడు నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన
- రూ.18 కోట్లతో 5.9 ఎకరాల్లో వెజిటబుల్ మార్కెట్ నిర్మాణం

మంగళగిరి (చైతన్య రథం): విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. పారిశ్రామిక పురోగతికి, మౌలిక వసతుల కల్పనకు ఈ ప్రాంతం కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ప్రజాదరణతోపాటు పరిపాలనా దక్షత తోడవడంతో మంగళగిరి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని



మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద మోడల్ రైతుబజార్ నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. ఆధునిక హంగులతో చేపట్టే రిటైల్ అండ్ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణ పనులకు గురువారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

## రూ.18 కోట్లతో 5.9 ఎకరాల్లో నిర్మాణం

మంగళగిరిలో ఏర్పాటు చేయనున్న మోడల్ రైతు బజార్‌ను 5.9 ఎకరాల విస్తీర్ణంలో రూ.18 కోట్ల అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ రిటైల్, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌ను నిర్మించనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులుగా ఉండనుంది. రిటైల్ మార్కెట్‌లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60 షాపులు ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా హోల్‌సేల్ మార్కెట్‌లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. 61.4 చ.మీల విస్తీర్ణంలో కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, 144.6 చ.మీ విస్తీర్ణంలో అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, 190 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్యాంటీన్, ప్రజల కోసం 130 చ.మీల విస్తీర్ణంలో మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయనున్నారు. వాటర్ సంప్, ఓవర్ హెడ్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్, ట్రాన్స్ ఫార్మర్, జనరేటర్, గార్బేజ్ కలెక్షన్, ఆర్గానిక్ కన్వర్టర్, టెర్రస్ సోలార్ ఎనర్జీ ప్యానల్స్‌వంటి సదుపాయాల కోసం ప్రత్యేక స్థలం కేటాయించడం జరిగింది.

---

# మత్స్యకారుల ఆచూకీ లభ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం

- స్వస్థలాలకు చేరేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- నిరంతరం శ్రమించిన అధికార యంత్రాంగానికి సీఎం అభినందనలు

అమరావతి (చైతన్య రథం): కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ కోల్పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా బయటపడ్డారు. పడవతోపాటు ఆచూకీ కోల్పోయిన ఏడుగురిలో అంతా సురక్షితంగా ఉండడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారుల ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరం శ్రమించిన గాలింపు బృందాలకు, అధికార యంత్రాంగానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈనెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులతో సముద్రంలోకి వెళ్లిన బోటు సాకేంతిక లోపంతో పనిచేయక, గాలులకు వేరే ప్రాంతానికి కొట్టుకుపోయింది. నిర్ణీత గడువు దాటినా తిరిగి రాలేదనే విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు... దీన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. స్వయంగా మంత్రులను పంపి గాలింపును పర్యవేక్షించారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ఏమాత్రం ఆలస్యం చేయకుండా అన్ని మార్గాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఘటనపై సిఎం మూడు సార్లు సమీక్షించి రెస్క్యూ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఏ మాత్రం నిరాశ చెందకుండా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నేవీ, కోస్ట్ గార్డ్, సెంట్రల్ మెరైన్ విభాగాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం సంప్రదింపులు జరిపింది. కోనసీమ తీరం నుంచి పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండొచ్చనే అంచనాతో పశ్చిమ బెంగాల్ కోస్ట్ గార్డ్ విభాగాలను, అక్కడ స్థానికంగా ఉన్న శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులను అప్రమత్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ విభాగాల సహకారాన్ని కూడా తీసుకున్నారు. అన్ని ప్రయత్నాలు ఫలించి శంకర్‌పూర్ సమీపంలో బోటును, అందులోని ఏడుగురు మత్స్యకారులను రక్షించగలిగారు. అలాగే మత్స్యకారుల ఆచూకీ లభ్యమైన వెంటనే ఆ వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులను స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సిఎం ఆదేశించారు.



# ప్రపంచస్థాయి ప్రమాణాలతో అసెంబ్లీ భవనం







- **రాష్ట్ర చరిత్ర, కళా వారసత్వం ఉట్టిపడేలా నిర్మాణం**
- **భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపకల్పన**
- **సందర్శకుల కోసం పీపుల్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్**
- **నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్‌తో కీలక చర్చలు**

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతిలో ప్రతి ష్టాత్మకంగా నిర్మించనున్న శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆధునిక వాస్తుశిల్పం, తెలుగు సంస్కృతి సమ్మేళ నంగా, రాష్ట్ర ప్రజాస్వామ్య వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకుసాగుతోంది. ఇందులో భాగంగా ప్రముఖ అంతర్జా తీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధ వారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పురపాలక మంత్రి పొంగూరు నారాయణ, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ అండ్ ఆర్కిటెక్ట్ పెడ్రో హెబెర్‌బోస్క్, సంస్థ ప్రతినిధులతో పాటు సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ ఏ.వి.రావు తదితరులు పాల్గొన్నారు. శాసనసభ భవన డిజైన్, నిర్మాణ ప్రణాళిక, ఇంటీరియర్ డిజైన్, ఆధునిక సౌకర్యా లు, సాంకేతిక మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, సుస్థిర నిర్మాణ విధానాలు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై చర్చించారు. అమరావతిని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా శాసన సభ భవనం కేవలం పరిపాలనా నిర్మాణంగా కాకుండా రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, కళా వారసత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఆధునిక అభివృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపకల్పన చేసేలా విస్తృతంగా చర్చించారు.

**సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ ప్రణాళిక**

ఆధునిక వాస్తుశిల్ప సౌందర్యంతో పాటు భవనం వినియోగించే ప్రతి వర్గానికి సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని అభిప్రాయపడ్డారు. శాసనసభ సముదాయంలో ముఖ్యమంత్రి ఛాంబర్, స్పీకర్ ఛాంబర్, డిప్యూటీ స్పీకర్ ఛాంబర్, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ కార్యాలయం, బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశ మందిరం, మంత్రులు, శాసనసభ్యుల కార్యాలయాలు, వివిధ శాసనసభ కమిటీల సమావేశ మందిరాలు తదితర విభాగాలను సమగ్రంగా ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు. అదేవిధంగా ప్రధాన సభా మందిరం, కమిటీ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్స్, శాసనసభ్యుల లాబీలు, ప్రోటోకాల్ ప్రాంతాలు, మీడియా సెంటర్, ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్, మీడియా వర్క్ స్టేషన్లు, మీడియా బ్రీఫింగ్ సదుపాయాలు, సందర్శకుల గ్యాలరీలు, పబ్లిక్ లాంజ్‌లు, విజిట ర్స్ రిసెప్షన్ ప్రాంతాలు వంటి కీలక సౌకర్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించడంపై ప్రతినిధులతో అభిప్రాయాలు పంచుకున్నారు. శాసనసభ కార్యకలాపాలను ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు ఆడియో-విజువల్ వ్యవస్థ లు, డిజిటల్ ఓటింగ్, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, ఆధునిక కమ్యూని కేషన్ నెట్‌వర్క్, లైవ్ టెలికాస్ట్, బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలు, డిజిటల్ శాసన వ్యవస్థలు వంటి సాంకేతిక మౌలికవసతులను సమగ్రంగా ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు.

**ప్రత్యేక ప్రవేశ మార్గాలు, ఫైర్ సెఫ్టీ వ్యవస్థలు**

ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు, మీడియా ప్రతిని ధులు, సందర్శకుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రవేశ మార్గాలు, ప్రోటోకాల్ మూవ్‌మెంట్, యాక్సెస్ కంట్రోల్, భద్రతా జోన్లు, పార్కింగ్, డ్రాప్-ఆఫ్, పికప్ ప్రాంతాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వ్యవస్థలు వంటి అంశాలను డిజైన్‌లో సమర్థవంతంగా సమన్వయం చేయా లని చర్చించారు. అన్ని వర్గాల ప్రజలకు సులభమైన వినియో గాన్ని కల్పించేలా యూనివర్శల్ యాక్సెసబిలిటీ ప్రమాణాలు, ర్యాంపులు, లిఫ్టులు, ఆధునిక శానిటేషన్ సదుపాయాలు, సులభమైన అంతర్గత రాకపోకల మార్గాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే సమయంలో సహజ కాంతి-గాలి ప్రసరణ, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ, పర్యావరణహిత నిర్మాణ విధానాలు, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు వంటి సుస్థిరత అంశాలను కూడా డిజైన్‌లో అంతర్భాగం చేయాలని చర్చించారు. భద్రతకు సంబంధించి సీసీటీవీ నిఘా, యాక్సెస్ కంట్రోల్, ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ తదితర ఆధునిక వ్యవస్థలను సమగ్రంగా ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో వివరించారు.

**అద్భుతమైన రాజధాని సీఎం చంద్రబాబు లక్ష్యం**

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి అద్భుతమైన రాజధాని నిర్మాణం సీఎం చంద్రబాబు లక్ష్యం. అసెంబ్లీపైన టవర్ నుంచి రాజధాని మొత్తం వీక్షించేలా అసెంబ్లీ భవనం నిర్మించనున్నాం. డీలిమిటేషన్ దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజైన్లపై చర్చ జరిగింది. 265 అసెంబ్లీ సీట్లు, 110 శాసనమండలి సీట్లకు అనుగుణంగా డిజైనింగ్ చేశారు. ప్రజలు అసెంబ్లీని సందర్శించినప్పుడు మంచి అనుభవం కలిగేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. గవర్నర్ ప్రసంగించే సమయంలో ఉభయ సభల సభ్యులు కూర్చునేలా సెంట్రల్ హాల్ ఏర్పాటు చేసుకునేలా డిజైన్ చేస్తున్నాం. అసెంబ్లీ ప్రాంగణం అండర్‌గ్రౌండ్ పార్కింగ్‌తో ఒక గార్డెన్‌లా ఉండాలని సీఎం సూచించారు. మంత్రులు, విప్‌లు, కమిటీ ఛైర్మన్లు, సభ్యులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా డిజైన్ రూపొందిస్తున్నామని తెలిపారు.

# 31వ రోజూ ఇంటింటికీ తెలుగుదేశం

**ఇప్పటివరకు 86.24 లక్షల ఇళ్లకు పార్టీ శ్రేణులు**

**ప్రజా భాగస్వామ్యంతో విజయవంతంగా కార్యక్రమం**

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 31వ రోజూ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం 2,31, 918 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం 86.24 లక్షల ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించాయి. ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా కుటుంబా లకు తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుం డటంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత ఉత్సా హంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్దఎత్తున భాగస్వామ్యం అవుతున్నారు.



# జగన్ ప్రెస్‌మీట్ అంతా అబద్ధాల మయం

- **పనిచేసే కూటమి ప్రభుత్వంపై రాళ్లు వేయడమే**
- **నిర్మాణాత్మక సలహా ఒక్కటి లేదు**
- **తన అసమర్థతను కూటమి ప్రభుత్వానికి ఆపాదించి చెప్పిన అబద్ధమే 100 సార్లు చెబుతున్న జగన్**



### రైతులను నిండా ముంచింది జగనే:

- ఏప్రిల్ నెల నుంచి ఒక్క గోదావరి జలాలపై ఆధారపడిన రైతులు తప్ప మిగతా చోట్ల అంతర్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులను అప్రమత్తం చేశాం.
- శ్రీశైలం, పోతిరెడ్డిపాడు పేర్లు చెప్పి రాయలసీమపై నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాడు.
- రాయలసీమ ప్రాజెక్టులకు గానీ, రాష్ట్ర సాగునీటి నిర్వహణకు కానీ ఇది చేశామని జగన్‌రెడ్డి పెట్టిన రెండుగంటల ప్రెస్ మీట్‌లోచెప్పుకోలేక పోయాడు.
- తన హయాంలో 2023లో ఏపీలో 54 మండలాల్లో కరువు వచ్చింది.
- జగన్ తన ఐదేళ్ల పాలనలో కరువులు, వరదల కారణంగా రూ.20వేల కోట్లు నష్టపోయిన రైతాంగం.
- ప్రభుత్వ సహాయం అరకొరగా కేవలం రూ.1600 కోట్లు మాత్రమే అందించాడు.
- ఐదేళ్ల జగన్ పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చుచేసింది రూ.2వేల కోట్లు మాత్రమే. అంటే ఐదేళ్ల బడ్జెట్‌లో 0.16శాతం నిధులు.
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే జాతికి అంకితం అంటూ ప్రజలను మోసం చేశావు.
- నీ ఇసుక దోపిడీకి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది మరణించారు.
- పింఛా, శ్రీశైలం, అలగనూరు, ఎర్రకాలువ, తుంగభద్ర, పులిచింతల వంటి అనేక ప్రాజెక్టుల గేట్లు దెబ్బతిన్నా పట్టించుకోలేదు.
- కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.13,500 కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేయడమైంది. మరో రూ.10 వేల కోట్లు ఖర్చు బడ్జెట్ కేటాయింపులు చేశాం.
- పట్టిసీమ ఒట్టిసీమ అని హేళన చేశారు. అదే పట్టిసీమ నేడు ఎల్ నినో తీవ్రతను లేకుండా చేసింది.
- కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా రోజుకు 7 వేల క్యూసెక్కుల నీటిని అందిస్తున్నాం.
- శ్రీశైలం ద్వారా రాయలసీమకు రోజుకు 20 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తుంటే 7 వేల క్యూసెక్కులని జగన్ అబద్ధాలు చెప్పి రైతులను మోసం చేస్తున్నాడు.
- తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి ద్వారా తరలిస్తోంది 2,400 క్యూసెక్కులే.
- తెలంగాణలో జల విద్యుత్‌కు నీటి వియోగంపై ఇప్పటికే కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశాం.
- తుంగభద్ర ద్వారా 6 టీఎంసీల నీటి విడుదలకు చర్యలు తీసుకుంటున్నాం.
- హంద్రీనీవాకు రూ.3,870 కోట్లు చేయడం వల్ల కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు వరప్రసాదమయ్యింది. మరో రూ.3 వేల కోట్ల పనులు జరుగుతున్నాయి.
- చంద్రబాబు ముందు చూపుతో రాయలసీమ రిజర్వాయర్లలో 55 టీఎంసీల నీటినిల్వలు చేశాం.
- తుంగభద్రకు 33 గేట్లు బిగించి రాయలసీమ రైతులకు అండగా నిలిచాం.
- డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని తిరిగి ఇవ్వడం రాయలసీమ రైతులకు వరమయ్యింది.
- మరో రూ.లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ కోసం మూడేళ్లలో ఖర్చు చేయబోతున్నాం.
- వెలిగొండకు రూ.8వేల కోట్లు ఖర్చుచేస్తే అందులో జగన్ ఖర్చు కేవలం రూ.800 కోట్లు మాత్రమే.
- రేపు ఆగస్టు 30 న వెలిగొండ ఫేజ్ 1 ద్వారా లక్షా 19 వేల ఎకరాలకు 10 టీఎంసీల సాగునీటిని అందించబోతున్నాం.
- పురుషోత్తపట్నం ద్వారా అనకాపల్లి వరకు గోదావరి నీటిని సెప్టెంబర్ లో తరలించబోతున్నాం.
- రాష్ట్రంలో 36 ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టులను రూ.35,515 కోట్లతో నిర్మిస్తున్నాం.
- జగన్ రాయలసీమలోనే జీఓ 365 తెచ్చి రాష్ట్రంలో 224 సాగునీటి ప్రాజెక్టుల పనులు రద్దు చేస్తే... అందులో 102 సాగునీటి ప్రాజెక్టులు రాయలసీమకు చెందినవే.
- ఈ పనులను రద్దు చేసి ఉండకపోతే నేడు రాష్ట్రంలో కరువు ఉండేది కాదు.
- పోలవరం -- నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత ఏపీ చేస్తాం.
- 2019 లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021 నాటికి పూర్తయి ఉండేది. జగన్ పాలనలో పోలవరం విధ్వంసం జరిగింది.
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే దాదాపు 16 లక్షల ఎకరాల సాగు తగ్గింది.
- 2023 లో తీవ్ర కరువు ప్రభావంతో రైతులకు సరైన విత్తనాలు, ఎరువులు అందించలేదు.
- పంటల బీమాకు రూ.1900 కోట్లు బకాయిలు పెట్టడం వల్ల పీఎం ఫసల్ బీమా పోర్టల్ బ్లాక్ అయింది.
- ఐదేళ్లలో జగన్ రెడ్డి 3 ఏళ్లు పంటల బీమాకు ఎగనామం పెట్టాడు.
- చంద్రబాబు అసెంబ్లీలో కూర్చొని ధర్నా చేస్తే పంటల బీమా ప్రీమియం చెల్లించాడు ఆనాడు.
- నేడు కేంద్రంతో మాట్లాడి బకాయిలు చెల్లించి పీఎం ఫసల్ బీమా పోర్టల్ తిరిగి ప్రారంభించాం.
- దాదాపు 40 లక్షల మంది రైతులకు బీమా చేయించాం.
- పంటలకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కింద రూ.1,200 కోట్లు నష్టపరిహారంగా రైతులకు ఇవ్వడం జరిగింది. జగన్ హయాంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.
- జగన్ హయాంలో ఏటా 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే... నేడు కూటమి ప్రభుత్వంలో ఆ సంఖ్య సగానికి తగ్గింది.

### రైతులపై ఒత్తిడి లేదు -- బీమా పూర్తిగా స్వచ్ఛందం

- పంటల బీమా ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వం రైతులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. రైతుల ప్రయోజనం కోసం స్వచ్ఛందంగా బీమాలో చేరేలా అవగాహన కల్పిస్తోంది.
- బీమా మొత్తంలో రైతు చెల్లించాల్సింది కేవలం 2 శాతం మాత్రమే. మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తున్నాయి. అనేక పంటలకు ఎకరాకు ప్రీమియం నామమాత్రంగానే ఉంది.
- ఖరీఫ్--2025లో 19.5 లక్షల బీమా దరఖాస్తులు ఉంటే, ఖరీఫ్--2026లో అవి 35.1 లక్షలకు పెరిగాయి. బీమా విస్తీర్ణం 7.83 లక్షల హెక్టార్ల నుంచి 15.1 లక్షల హెక్టార్లకు పెరిగింది.
- గత ఏడాది కేవలం 2 లక్షల రుణేతర రైతులు బీమాలో చేరితే, ఈ ఏడాది 20.35 లక్షలకు పెరిగారు. ఇది రైతులకు పంటల బీమాపై పెరిగిన అవగాహన, నమ్మకానికి స్పష్టమైన సంకేతం.
- 2019--24 మధ్య పంటల బీమా నిరంతరంగా అమలు కాలేదు.
- గత ప్రభుత్వం మిగిల్చిన సుమారు రూ.2,000 కోట్ల బకాయిలను దశలవారీగా చెల్లించేందుకు ప్రభుత్వం రోడ్‌మ్యాప్ సిద్ధం చేసింది.
- 2026--27లో రూ.500 కోట్లు, 2027--28లో రూ.1,000 కోట్లు, 2028--29లో రూ.1,500 కోట్లు చెల్లించేలా చర్యలు చేపట్టింది. ముందుగానే బీమా రక్షణ కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం.

### బీసీ రిజర్వేషన్లపై ద్రోహం:

- జగన్ రెడ్డి తన హయాంలో పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేయించలేదు అందువల్ల 34 శాతం రిజర్వేషన్లు జీఓను కోర్టు కొట్టేసింది.
- 24 శాతం కోత వల్ల 16,800 మంది బీసీ బిడ్డలు రాజ్యాంగ బద్ధ పదవులు కోల్పోయారు.
- 11 మంది రాజ్యసభ సభ్యుల్లో జగన్ 4 మాత్రమే బీసీలకు ఇచ్చారు.
- కూటమి 6 మందిలో ముగ్గురు బీసీలకు రాజ్యసభ సీట్లు ఇచ్చింది అంటే 50 శాతం.
- జగన్ 30 శాతం పదువులు ఇస్తే... చంద్రబాబు 50 శాతం ఇచ్చారు.
- బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్షా 27 వేల కోట్లు దారి మళ్లింపు.
- జగన్ హయాంలో 300 మంది బీసీలను హత్య... వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టారు.
- బీసీలకు ఉపయోగపడే ఆదరణ పథకం రద్దు.
- 16 వర్సిటీల్లో ఒక్కరిని కూడా బీసీలను వీసీలుగా నియమించలేదు.
- మీ పాలనలో ఐదు లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములు కబ్జా చేశారు. అందులో అత్యధిక శాతం పేద బీసీలకు చెందినవే.

### కాళేశ్వరం వెళ్లి బిర్యానీ తిని వచ్చింది జగనే:

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం అక్రమ ప్రాజెక్టు అంటూ కర్నూలులో దీక్షలు చేసిన జగన్... అధికారంలోకి వచ్చాక అక్రమ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వెళ్లి బిర్యానీ తిన్నాడు.
- కేసీఆర్‌కు లొంగిపోయి ఏపీ నీటి హక్కులను దారాదత్తం చేశాడు.
- నాగార్జున సాగర్ కుడి కాలువకు నీటి విడుదల చేస్తున్నారు. అడ్డుకోవాలని హరీష్ రావు మీడియా సమావేశంలో చెబుతుంటే... జగన్ మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు.

### ఏపీని గంజాయికి కేంద్రంగా మార్చిన చరిత్ర జగన్ రెడ్డిది:

- మన్యాన్ని గంజాయి వనంగా మార్చారు. గంజాయి డాన్ అనంత బాబుకు ఎమ్మెల్సీ ఇచ్చావు.
- ముంద్రా పోర్టులో లభించిన రూ.20 వేల కోట్ల డ్రగ్సు మూలాలు ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డినే చూపించాయి.
- విష పూరిత మద్యంతో రాష్ట్రంలో 30 వేల మహిళల మాంగల్యాలు మంట కలిశాయి.
- 30 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి.
- దాదాపు అక్రమ మద్యం ద్వారా రూ.3,500 కోట్లు దోపిడీ చేశారు.
- ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టావు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు.

### 85% మ్యానిఫెస్టో హామీలకు ఎగనామం పెట్టిన జగన్

- సంపూర్ణ మద్యపాన నిషేధం హామీపై మాట తప్పాడు, మడమ తిప్పాడు.
- మెగా డీఎస్సీపై మాట తప్పాడు.
- జనవరికి ఏటా జాబ్ క్యాలెండర్ హామీపై మాట తప్పాడు, మడమ తిప్పాడు.
- ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి అంటూ మాట తప్పాడు.
- విద్యుత్ ఛార్జీలు పెంచనూ అని 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, వినియోగదారులపై రూ.32 వేల కోట్ల భారం మోపాడు.
- తెలంగాణ కంటే రూ.1000 ఎక్కువ అంగన్ వాడీలకు ఇస్తానని మోసం చేశాడు.
- ఇలా 85% మ్యానిఫెస్టో హామీలపై మాట తప్పిన జగన్ రెడ్డి.

### 90 శాతం హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

- రాష్ట్రాన్ని దివాళా తీయించి రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపినా సీఎం చంద్రబాబు గారు తన అనుభవంతో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను అమలు చేస్తున్నారు.
- రెండేళ్లలోనే సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశారు.
- రెండేళ్లల్లోనే అభివృద్ధిపై రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశారు.
- జగన్ రెడ్డి 1.40 లక్షల కోట్ల బకాయిలు పెట్టిపోతే... రెండేళ్లలోనే రూ.40 వేల కోట్లు బకాయిలు చెల్లించారు.
- జగన్ రెడ్డి విధ్వంస పాలన నుంచి నేడు వికాసం దిశగా నేడు రాష్ట్రం పురోగమిస్తోంది.
- నేరస్థులకు వంత పాడుతున్న జగన్
- తన నేరాలకు మద్దతు కోసం బీసీలను పావులుగా వాడుకుంటున్నాడు.
- తన హయాంలో ఐఏఎస్, ఐపీఎస్, పారిశ్రామిక వేత్తలను నేరస్థులుగా తయారు చేశాడు.
- నీతిపరుడైతే ఎందుకు నేరస్థులైన కారుమూరి, జోగి, ఇతర గొడ్డలి పార్టీ నాయకులకు ఎందుకు నిసిగ్గుగా మద్దతు ప్రకటిస్తున్నాడు.

### పొరుగు రాష్ట్రాలకు దీటుగా అమరావతి నిర్మాణం:

- పొరుగు రాష్ట్రాలకు దీటైన రాజధాని ఆంధ్రులకు అవసరం లేదా?
- అమరావతిపై దుష్ప్రచారం చేసి దాడి చేయడమంటే యువత భవితపై దాడి చేయడమే
- అమరావతిపై దాడి చేయడమంటే 175 నియోజకవర్గాల ప్రజల ఆత్మాభిమానంపై దాడి చేయడమే.
- అమరావతపై దాడి చేయడమంటే సామాజిక న్యాయంపై దాడి చేయడమే.
- ఐకానిక్ భవనాలకు ఆసియా దేశాల్లో చ.అ.కు. రూ.35 వేల నుంచి రూ.45 వేల వ్యయం చేస్తున్నారు.
- కానీ అమరావతిలో అందులో సగం మాత్రమే ఖర్చు చేస్తున్నారు.
- తెలంగాణకు అధిక ఆధాయం హైదరాబాద్ నుంచే వస్తోంది.
- 119 నియోజకవర్గాల అభివృద్ధి హైదరాబాద్ నుంచి వచ్చే ఆదాయంతోనే జరుగుతుంది.
- అలాగే ఏపీలో రాబోయే రోజుల్లో అమరావతి రాజధాని ఉద్యోగాలు కల్పిస్తుంది. 175 నియోజకవర్గాలకు నిధులు సమకూరుస్తుంది.
- అలాంటి అమరావతిపై జగన్ దాడి చేస్తున్నారు.
- అసూయతో దుర్యోధనుడు ఎలా పతనం అయ్యాడో... జగన్ పతనం కూడా అంతే అవుతుంది.

చైతన్యరథం



# కొండల మధ్య పుట్టిన జలనిధి

## కరవు నేలకు కృష్ణమ్మ పరుగులు

- మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర
- వెలిగొండ జలకళకు శ్రీకారం
- సాగు, తాగునీటికి శాశ్వత భరోసా
- ఆగస్టు 31న వెలిగొండ తొలిదశ ప్రారంభం
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 15.25 లక్షలమందికి తాగునీరు

కౌంట్ డౌన్ 5

**సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల.. - మూడు గ్రామాల మధ్య నల్లమలసాగర్ - సొరంగాలనుంచి నల్లమలసాగర్‌కు.. - కాలువల ద్వారా పొలాలకు జలప్రవాహం**

*సొరంగాల గుండా వచ్చిన కృష్ణా జలాలు నిల్వ ఉండేది ఇక్కడే.. సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల గ్రామాల మధ్య ఏర్పడిన నల్లమలసాగర్ రిజర్వాయర్ కథ.. అక్కడి నుంచి పొలాలు, ఇళ్లకు నీటిని చేర్చే కాలువల నెట్‌వర్క్ వివరాలు. వెలిగొండ కౌంట్‌డౌన్ సిరీస్‌లో నాలుగో కథనమిది. మూడో భాగంలో సొరంగాల ఇంజినీరింగ్ అద్భుతాన్ని చూశాం. ఆ సొరంగాల గుండా ప్రయాణించే కృష్ణా జలాలు ఎక్కడ నిల్వ ఉంటాయి, అక్కడి నుంచి పొలాలు, గ్రామాలకు ఎలా చేరతాయి అనేదే ఈ కథనంలోని సమాచారం.*

నల్లమల కొండల శ్రేణిలో మధ్యలో ఉన్న సహజ లోయ ప్రాంతాన్ని వినియోగించుకుని నల్లమలసాగర్ రిజర్వాయర్‌ను నిర్మించారు. సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల అనే మూడు గ్రామాల సమీపంలో కొండల మధ్య గోడల్లాంటి ఆనకట్టలు నిర్మించి, సుమారు 20 కిలోమీటర్ల పొడవైన సహజ రిజర్వాయర్‌ను రూపొందించడం వెలిగొండ ప్రాజెక్టు ప్రత్యేకత. కొండలే సహజ సరిహద్దులుగా ఉండటంతో, భారీ మొత్తంలో నీటిని నిల్వ చేసేందుకు కృత్రిమ నిర్మాణాలు తక్కువగా అవసరమయ్యాయి. ఇది ప్రాజెక్టు డిజైన్‌లో ఒక తెలివైన ఇంజినీరింగ్ నిర్ణయంగా చెప్పుకోవచ్చు. శ్రీశైలం జలాశయం ఎగువ ప్రాంతంలోని కొల్లం వాగు సమీపంనుంచి కృష్ణా నది వరద జలాలను తొలుత మళ్లిస్తారు. అక్కడి నుంచి ఈ జలాలు జంట సొరంగాల గుండా ప్రయాణించి, భూఉపరితల మార్గంలో సుమారు 21.6 కిలోమీటర్లు ప్రయాణించి నల్లమలసాగర్‌లో నిల్వ అవుతాయి. ఇందుకోసం కొల్లంవాగు వద్ద అప్రోచ్ చానల్, హెడ్ రెగ్యులేటరీ నిర్మాణం కీలకమైనవి. ఈ చానల్ నిర్మాణంలో వచ్చిన జాప్యాలు మొత్తం ప్రాజెక్టు గడువుపై ప్రభావం చూపాయి. అయితే ఇటీవలి కాలంలో ఈ పనులు వేగంగా పూర్తయ్యాయి; కొల్లంవాగు అప్రోచ్ చానల్, హెడ్ రెగ్యులేటర్ గేట్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయినట్టు అధికారులు ప్రకటించారు.

### వైఎస్సార్సీపీ నిర్లక్ష్యం.. కూటమి ప్రభుత్వం చొరవ

వెలిగొండ ప్రాజెక్టు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. రూ.4,000 కోట్ల మేర పనులు పెండింగ్‌లో ఉండగానే, ప్రాజెక్టు పూర్తైందని ప్రకటించి.. ఆనాటి ప్రభుత్వాధిపతి జాతికి అంకితం చేయడం వైసీపీ మోసపూరిత, దుర్మార్గ పాలనా విధానాన్ని ఎండగట్టేదే. అందుకే -ఆనాటి 'జాతికి అంకితం' ఘట్టాన్ని ఒక చారిత్రక మోసంగా ప్రస్తుత జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణిస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న యంత్రాలు, నిలిచిపోయిన లైనింగ్ పనులు, పరిహారం చెల్లింపుల్లో జాప్యం వంటివి ప్రాజెక్టును ఏళ్ల తరబడి వెనక్కి నెట్టాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే టన్నెల్-2లో క్లిష్టమైన 5.2 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేయడంతోపాటు, హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్స్ పనులను కూడా ముగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగతంగా



ప్రాజెక్టు పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిధుల విడుదల మొదలుకుని క్షేత్రస్థాయి పర్యటనల వరకూ ప్రత్యక్షంగా పర్యవేక్షించడంతో దశాబ్దాల నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టు కేవలం రెండేళ్లలోపే ప్రారంభోత్సవానికి చేరువైంది.

### ఫీడర్ కెనాల్: రికార్డు వేగంతో నిర్మాణం

సొరంగాల నుంచి వచ్చిన నీటిని నల్లమలసాగర్‌కు చేర్చడంలో ఫీడర్ కెనాల్ కీలక పాత్ర పోషిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీడర్ కెనాల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా రూ.460 కోట్లు విడుదల చేశారు. దీంతో కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ఫీడర్ కెనాల్ నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఇది ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువుల్లో పనులు పూర్తి చేయడంలో చూపిన చిత్తశుద్ధికి నిదర్శనంగా చెప్పక తప్పదు. 2026 ఫిబ్రవరిలో రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు కూడా శంకుస్థాపన జరిగింది.

### గొట్టిపడియ, సుంకేసుల రెగ్యులేటర్లు

నల్లమలసాగర్‌లో నిల్వ అయిన నీటిని నియంత్రిత పద్ధతిలో బయటకు వదిలేందుకు రెగ్యులేటర్లు అవసరం. గొట్టిపడియ, సుంకేసుల రెగ్యులేటర్ల నిర్మాణ పనులతోపాటు తూర్పు ప్రధాన కాలువ పనులను నిర్దేశిత గడువులోగా ముగించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రారంభోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో, మిగిలిన హెడ్ రెగ్యులేటర్, ఫీడర్ కెనాల్స్, అనుసంధాన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జలవనరుల శాఖ అధికారులకు ప్రభుత్వం ఆగస్టు మూడో వారంలో మరోసారి కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ రెగ్యులేటర్లు, కాలువల నిర్మాణమే నిల్వ చేసిన నీటిని వాస్తవానికి పొలాలు, గ్రామాలకు చేర్చే చివరి కీలక లింక్. ట్రయల్ రన్ పూర్తయిన అనంతరం తొలుత 10 టీఎంసీ నీటిని 20-25 రోజుల వ్యవధిలో ప్రాజెక్టుకు తరలించాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

### కాలువల నెట్‌వర్క్: పొలాల వరకు జలప్రయాణం

నల్లమలసాగర్ నుంచి నీరు తీగలేరు, గొట్టిపడియ, తూర్పు ప్రధాన కాలువవంటి మార్గాల ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు తరలిపోతుంది. ఈ కాలువల నెట్‌వర్క్ ద్వారానే మార్కాపురం, ప్రకాశం పశ్చిమ ప్రాంతం, నెల్లూరు, కడప జిల్లాల్లోని పొలాలు, గ్రామాలకు నీరు చేరుతుంది. ప్రతి కాలువ, ప్రతి రెగ్యులేటర్ ఈ మొత్తం వ్యవస్థలో ఒక ముఖ్యమైన లింక్‌గా పనిచేస్తుంది. ఏ ఒక్క లింక్ ఆలస్యమైనా, తుది లబ్ధిదారుడికి నీరు చేరడంలో జాప్యం తప్పదు. అందుకే అన్ని పనులకూ ఏకకాలంలో గడువులు విధించి, సమాంతరంగా పూర్తి చేయించే వ్యూహాన్ని అనుసరించింది కూటమి ప్రభుత్వం. నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం అందించిన తర్వాతే రిజర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటి నిల్వ చేపడతామని ముఖ్యమంత్రి భరోసా ఇవ్వడం.. చంద్రబాబు ప్రజాక్షేమ పాలనా విధానానికి నిలువుటద్దం!

### నిల్వ సామర్థ్యం: దీర్ఘకాలిక భరోసా

సుమారు 20 కిలోమీటర్ల పొడవైన నల్లమలసాగర్ రిజర్వాయర్, వర్షాభావ పరిస్థితుల్లోనూ ఈ ప్రాంతానికి నీటి భరోసా ఇచ్చే వ్యూహాత్మక నిల్వ కేంద్రంగా మారనుంది. కృష్ణా నదిలో వరద జలాలు అందుబాటులో ఉన్నప్పుడు వాటిని ఒడిసిపట్టి, అవసరమైనప్పుడు క్రమబద్ధంగా విడుదల చేసేందుకు ఈ రిజర్వాయర్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఒక తాత్కాలిక నిల్వ కేంద్రం కాదు. కరవు ప్రాంతాలకు దశాబ్దాలపాటు నీటి భద్రత కల్పించే శాశ్వత వ్యవస్థ. నల్లమల కొండల మధ్య నిర్మించిన ఈ జలనిధి, ఆగస్టు 31న కృష్ణమ్మ జలాలతో నిండి కరవు ప్రాంతాలకు జీవం పోయనుంది.

*(రేపటి కథనంలో: ఈ నీటి కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాల కథ. పునరావాస ప్యాకేజీ, పరిహారం చెల్లింపుల సమగ్ర వివరాలు)*

# గల్లంతైన ఏడుగురు మత్స్యకారులు క్షేమం

- పశ్చిమబెంగాల్‌లో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ
- స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు
- శుభవార్తతో ఆనందంలో వారి కుటుంబాలు
- మత్స్యకారుల భద్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు






అమరావతి(చైతన్యరథం): కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ లేకుం డా పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమబెంగాల్‌లో సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందిందని వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో వారి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారని, వారిని త్వరగా స్వస్థలాలకు తీసు కువచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఈ నెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు బోటులో సముద్ర వేటకు వెళ్లారని మంత్రి తెలిపా రు. నిర్ణీత సమయంలో బోటు తిరిగి రాకపోవడంతో సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా స్పందించి మత్స్యకారుల ఆచూకీ కోసం ఎలాంటి ఆలస్యం చేయకుండా అన్ని విధాలుగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవ, శ్రద్ధ అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని, నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదిం పులు జరపాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కేంద్ర అధికారులు, నేవీ, కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడినట్లు మంత్రి వెల్లడించారు.

బోటు పశ్చిమబెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండవచ్చన్న అంచనాతో ఆ ప్రాంతంలోని కోస్ట్‌గార్డ్ యూనిట్లు, స్థానిక మత్స్యకారులను అప్రమత్తం చేశామని తెలిపా రు. ఈ సమన్వయ కృషి ఫలితంగానే శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ సమీపంలో బోటును గుర్తించి అందులోని ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా రక్షించగలిగామని చెప్పారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో మాట్లాడి ఏడుగురు మత్స్యకారులు పశ్చిమబెంగాల్‌లో క్షేమంగా ఉన్న విషయాన్ని నిర్ధారించుకున్నా మని తెలిపారు. ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని, వారి కుటుంబసభ్యులతో కూడా మాట్లాడించామని చెప్పారు. మత్స్యకా రులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, ఏపీ ఆర్టీజీఎస్, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, మత్స్య శాఖ కమిషనర్, జాయింట్ డైరెక్టర్, అల్లవరం ఎఫ్‌డీవోతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. మత్స్యకారు లకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# రాయలసీమకు, ఇరిగేషన్‌కు జగన్ ఏం చేశాడు?

- ప్రాజెక్టులపై అవగాహన లేని గొడ్డలి పార్టీ నేత
- ఐదేళ్ల పాటు మరమ్మతులు చేయించలేని దుర్మార్గుడు
- ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం సీమకు చేశాడు
- నాడు తుంగభద్ర వైపు ఎందుకు కన్నెత్తి చూడలేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

అమరావతి(చైతన్యరథం): రాయలసీమ, ఇరిగేషన్ గురించి జగన్‌రెడ్డి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. తన ఐదేళ్ల పాలనలో రాయల సీమకు, ఇరిగేషన్‌కు ఏమి చేశారని ప్రశ్నించారు. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడే జగన్ వాటికి సంబంధించి ఆయన పాలనలో ఏమి పనులు చేశారో కూడా చెప్పుకోలేని పరిస్థితి అని దుయ్యబట్టారు. శ్రీశైలం రిజర్వాయర్‌కు గత సంవ త్సరం 2,000 టీఎంసీల నీరు వస్తే ఈ సంవత్సరం 'సూపర్ ఎల్ నినో' ప్రభావంతో కేవలం 208 టీఎంసీల నీరు మాత్రమే వచ్చిం ది. అందులో 66% మాత్రమే మన రాష్ట్ర వాటా. అందులో పోతిరెడ్డిపాడు, హంద్రీ–నీవా, నాగార్జునసాగర్ రైట్ అండ్ లెఫ్ట్ కెనాల్, అదేవిధంగా కృష్ణా డెల్టాకు సంబంధించి డ్రింకింగ్ వాటర్ కే దగ్గర, దగ్గర 90 టీఎంసీలు, చెన్నైతో కలుపుకుంటే 100 టీఎంసీలు కేవలం డ్రింకింగ్ వాటర్‌కే మనకు అవసరం అవుతుందని అంచనా. దీన్ని దృష్టిలో పెట్టుకునే శ్రీశైలం నుంచి అటు రాయలసీమకి ప్రతి రోజు కూడా 11,500 క్యూసెక్కుల నీటిని మనం పంప్ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్‌నినోను అధిగమించేందుకు జిల్లాల స్థాయిలో కమిటీలుగా ఏర్పడి ఎప్పటికప్పుడు కోఆర్డినేట్ చేసుకోవాలని చెప్పారు. ఇందుకు సంబంధించి మూడేళ్ల కార్యాచరణతో పని చేస్తున్నారు. ఒక్క గోదావరి డెల్టాకు సంబంధించి 10,40,000 ఎకరాలు తప్ప మిగిలిన ప్రాంతానికి అంతటికీ కూడా 2027 జూలై వరకు కూడా నీటిని భద్రపరుచుకోవాలి. ఈ తాగునీరు అవసరాలకు మించి మనకి ఇన్‌ఫ్లో వచ్చినప్పుడు మాత్రమే ఆరుతడి పంటలకి వెళ్లాలని మే నెల నుంచి కూడా ఎప్పటి కప్పుడు రైతులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

**కనీస అవగాహన కూడా లేని వ్యక్తి జగన్‌రెడ్డి**

జగన్‌రెడ్డి తెలంగాణ విద్యుదుత్పత్తి ద్వారా శ్రీశైలం నుంచి నీటిని కిందకి పంపించేస్తుందని మాట్లాడుతూ ఉంటే ఆ యొక్క తెలంగాణ ఉత్పత్తి చేసే విద్యుత్ ద్వారా వచ్చే నీరు నాగార్జున సాగర్‌కే వస్తుందనే ఆలోచన కూడా ఆయనకు లేకపోవడం చాలా విడ్డూరం. సాగర్ రైట్ కెనాల్‌కు కూడా నీళ్లు విడుదల చేయట్లేదు అని చెబుతున్నారు.. నీళ్లు విడుదల చేయాలంటే శ్రీశైలం నుంచే కదా రావలసింది? నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌కి సంబంధించి 32 టీఎంసీలు మనకి డ్రింకింగ్ వాటర్‌కి అవసరం. అదేవిధంగా కృష్ణా డెల్టాకు సంబంధించి పులిచింతలలో ఉన్న రిజర్వ్ వాటర్ పోను ఇంకా 15 టీఎంసీలు అవసరం. అంటే సుమారు 46 టీఎంసీలు ఒక్క ఆంధ్రాకే నాగార్జునసాగర్‌కి అవసరమైన పరిస్థితి. శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి ద్వారా వచ్చిన నీరు కూడా ఇక్కడ డ్రింకింగ్ వాటర్‌కి నాగార్జునసాగర్ ద్వారా మనకు అవసరం అనే విషయాన్ని కూడా అవగాహన లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఆ విద్యుత్ ఉత్పత్తి ద్వారా తెలంగాణ ఉత్పత్తి చేస్తూ ఉందో, దాన్ని కూడా మన అవసరాలకి మించి ఉత్పత్తి చేయడా నికి లేదు అని చెప్పి కేఆర్ఎంబీకి ఆల్రెడీ ఒక లెటర్ ఇచ్చాం. అదేవిధంగా కేంద్ర జలశక్తి మంత్రి, సెక్రటరీ కూడా లెటర్స్ ఇచ్చి ఆ జల ఉత్పత్తికి సంబంధించిన నీటిని కూడా ఆంధ్రా అవసరా లకు ఎక్కడా కూడా విఘాతం కలగకుండానే ఉండాలని ఎప్పటి కప్పుడు మాట్లాడుతున్నట్లు చెప్పారు.

**తుంగభద్ర గేట్ల మరమ్మతులను పట్టించుకోలేదు**

నాడు వైసీపీ పాలనలో శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదకరంగా ఉంది..మరమ్మతులు చేయాలని సాక్షాత్తు సీడబ్ల్యూసీ సైతం హెచ్చ రికలు పెడితే ఐదేళ్లు ఎందుకు శ్రీశైలం వైపు కన్నెత్తి చూడలేదు? ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.203 కోట్లు వెచ్చించి మర మ్మతులు చేస్తూ ఉన్నాం. శ్రీశైలాన్ని కాపాడుకోవాలనే ఆలోచన తో మేము ముందుకు వెళుతున్నాం. తుంగభద్ర భద్రంగా ఉంటేనే ఇవాళ ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి, కేసీ కెనాల్. తుంగభద్ర ప్రాజెక్టు రాయలసీమ కరువు పీడిత ప్రాంతానికి జీవనాధారం. అటువంటి రాయలసీమ కరువు ప్రాంతానికి ఆధారమైన తుంగభద్ర భద్రతకే ముప్పు ఉంది.. గేట్లన్నీ కూడా కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ఐదేళ్లూ మీ ప్రభుత్వానికి విన్నవించుకుంటే కనీసం ఆ గేట్లు మార్చే ప్రయత్నం చేశారా? అని ప్రశ్నించారు. మీరు చేసిన పాపం మొన్న మాకు శాపంగా మారి 2024లో 19వ గేటు కొట్టుకుపోతే మళ్లీ వాటర్ ఫ్లో ఉండగా చరిత్రలో మొదటిసారిగా ఆ గేట్‌ని కూడా బిగించడమే కాదు 33 గేట్లను కూడా కొత్తగా ఏర్పాటు చేసి ఈరోజు ఆ తుంగభద్రలో 105 టీఎంసీల నీటిని నిలపగలిగే విధంగా ఆ గేట్లను కూడా మేము ఓపెన్ చేశాం. ఐదేళ్ల మీ పాలనలో కరువు ప్రాంతానికి ఆధారమైన తుంగభద్ర వైపు ఎందుకు కన్నెత్తి చూడలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

**గోరుకల్లుకు, హంద్రీ-నీవాకు ఏమి చేశారు**

గోరుకల్లు, పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడుతున్న జగన్, పోతిరెడ్డిపాడు నుంచి నీరు గోరుకల్లుకు వస్తుంది. గోరుకల్లులో రిజర్వాయర్ భద్రంగా ఉంటేనే అవుకు, గండికోట, మీ పులివెం దుల చిత్రావతికి కూడా నీళ్లు వస్తాయి. అటువంటి గోరుకల్లు ప్రమాదకరంగా ఉందని ఐదేళ్లు ఇరిగేషన్ అధికారులు హెచ్చరిస్తే ఒక్క రూపాయి గోరుకల్లు కోసం ఖర్చు పెట్టలేదు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గోరుకల్లు మరమ్మతులకు రూ.59 కోట్లు ఇచ్చి టెండర్లు పిలిచి పనులు ముందుకుతీసుకెళుతున్నాం. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సంబంధిం చిన హంద్రీ–నీవా ప్రాజెక్టుకు గత ఐదేళ్లలో ఏం పనిచేశారో చెప్పగలరా? నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే మీరు ఐదేళ్లలో చేయలేని పనులు ఒక్క ఏడాదిలోనే రూ.3,860 కోట్లు ఖర్చు పెట్టి కృష్ణా జలాలను రికార్డు స్థాయిలో గత ఏడాది 55 టీఎంసీల నీరు హంద్రీ–నీవా నుంచి తీసుకున్నాం. అంతేకాకుండా హంద్రీ–నీవా 400 కిలోమీ టర్ల నుంచి నీవా బ్రాంచ్ కెనాల్ కూడా పనులు చేసే విధంగా తిరుమల వరకు కూడా కృష్ణా జలాలను తీసుకెళ్లే విధంగా రూ.1,300 కోట్లతో



పనులకు కూడా మేము శ్రీకారం చుట్టామని వివరించారు.

**కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ నాయకులే మెచ్చుకుంటున్నారు**

మీ వైసీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డే స్వయంగా చెప్పారు, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమకి ఏం చేశామని చెప్పుకుంటాం.. మోసం, దగా తప్ప చేసిందేమీ లేదని మీ నాయ కులే చెబుతున్నారు. 2019లో మీకు రాయలసీమలో రికార్డు స్థాయిలో 52 సీట్లలో 49 సీట్లకు గెలిపిస్తే మీరు చేసిన దగా, అన్యాయం రాయలసీమకి ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదనే విషయాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారు. ఇరిగేషన్‌కు 2014–19లో గత టీడీపీ ప్రభుత్వం రాయలసీమకు రూ.12,000 కోట్లు ఖర్చు పెడితే, మీ ఐదేళ్ల పాలనలో కేవలం 2,000 కోట్లే ఖర్చు పెట్టారు. నేడు ఈ రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం ఇరిగేషన్‌కి రాష్ట్ర వ్యాప్తంగా 27,000 కోట్లు ఖర్చు పెడితే అందులో సగం 50 శాతం ఇవాళ రాయలసీమకే మేము ఖర్చు పెట్టిన పరిస్థితి. రాయలసీమకి, ఇరిగేషన్‌కి ప్రాధాన్యం ఇచ్చి ఒక్కొక్క ప్రాజెక్టును హంద్రీ–నీవా దగ్గర నుంచి, గాలేరు–నగరి, వెలిగొండ, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్, పోలవరం ప్రాజెక్టు వరకు లక్ష్యం పెట్టుకుని పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు తీసుకెళ్లే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తూ ఉంది. దాన్ని చూడలేక, ఓర్వలేక గొడ్డలి పార్టీ విషం కక్కుతుందని ధ్వజమెత్తారు.

# చంద్రబాబు సంకల్పంతో వెలిగొండ సాకారం

- నిర్వాసితుల వల్లే కల నెరవేరుతుంది
- వారికి పేరు, పేరునా పాదాభివందనం
- 31న సీఎం చేతులమీదుగా ప్రాజెక్ట్ ప్రారంభం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- ఫీడర్ కెనాల్, ప్రాజెక్టు దగ్గర ఏర్పాట్ల పరిశీలన



మార్కాపురం(చైతన్యరథం): మూడు దశాబ్దాల వెలిగొండ కల ఈ నెల 31న సాకారం కాబోతోందని జల వనరులశాఖ మంత్రి రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా ఆయన మంగళవారం రాత్రి ఫీడర్ కెనాల్ లో సీఎం ప్రారంభించే రెగ్యులేటర్ గేట్లు అమర్చే పనులను పరి శీలించారు. వెలిగొండ వద్ద జలహారతి ఇచ్చే ఘాట్, స్థూపం, సభా స్థలం ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్వాసితుల కాలనీలను సందర్శించి మౌలికవసతుల కల్పనపై కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. వెలిగొండ ప్రారంభోత్సవ వేళ చంద్రబాబు, నిర్వాసితులకు ఇక్కడి ప్రజలంతా రుణపడి ఉంటారు..వెలిగొండ కోసం భూములు, ఆస్తులు త్యాగం చేసిన నిర్వాసితులకు పేరుపేరునా పాదాభివందనాలు చేస్తున్నామన్నా రు. 7 వేల నిర్వాసితుల కుటుంబాల త్యాగఫలితమే నేడు లక్షలాది ఎకరాలకు సాగు, ప్రజలకు తాగునీరు అందబోతుందని చెప్పారు. నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది.. భవిష్యత్‌లో వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో నిర్వాసితులను పచ్చి మోసం, దగా చేసిందన్నారు. నిర్వాసితులకు రూ.900 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా విదల్చలేదని మండిపడ్డారు.

### 40 రోజుల్లోనే నిర్వాసితులకు రూ.768 కోట్లు

కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు 40 రోజుల్లోనే రూ.768 కోట్లు ఇచ్చినట్లు వివరిం చారు. ప్రతి గ్రీవెన్స్‌ని పరిశీలించి అర్హులైన ప్రతిఒక్కరికీ కూడా న్యాయం చేయమని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. వెలిగొండ నుంచి నీళ్లు వస్తు న్నందుకు రైతులకు కళ్లల్లో ఆనందం ఎలా ఉంటుందో.. నిర్వాసితులు కూడా అంతే ఆనందంగా ఉండా లనేది కూటమి ప్రభుత్వ తాపత్రయమని పేర్కొన్నారు. బడులు, గుడులు, మసీదులు, కమ్యూనిటీ హాల్స్, పంచాయతీ ఆఫీసులు, సిమెంట్ రోడ్లు, డ్రైన్స్‌తో నిర్వాసితుల కాలనీలు రాత్రిళ్లు సైతం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా ఉన్నాయంటే గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన నిర్మాణాలే కారణమని చెప్పారు.

### గృహ ప్రవేశాల వరకు అండగా ఉంటాం

ముంపు గ్రామాల నిర్వాసితులు ఎక్కడ నివసిస్తున్నారో గుర్తించి రేషన్, పెన్షన్ వంటి వాటికి ఎటువంటి ఆటంకం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్వాసిత కాలనీల్లో పెరిగిన తుప్పలను కూడా తొలగించ లేదన్నారు. నాడు, నేడు నిర్వాసితులకు అండగా ఉంది చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. నిర్వాసిత కుటుంబాలు సొంత ఇళ్లు కట్టుకుని, గృహప్రవేశాలు చేసే వరకూ అధికారులు, నాయకులు అండగా ఉంటారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇరిగేషన్ సలహాదారులు ఎం.వెంకటేశ్వరరావు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజెక్ట్ సీఈ రమేష్, ఎస్ఈ అబూతలేం, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రక్తచరిత్రతో ఏకగ్రీవాలు చేసింది మీరు కాదా?

- గత వైసీపీ అరాచక పాలన ప్రజలు మర్చిపోలేదు
- మీ మోసపు మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరు
- నాడు స్థానిక ఎన్నికలు న్యాయబద్ధంగా జరిగాయా?
- నామినేషన్ పత్రాలు లాక్కుని బెదిరించలేదా?
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర మీది
- టీడీపీ అభ్యర్థులపై హింసాకాండతో చెలరేగి భయభ్రాంతులు చేసి అరాచక పాలన చేశారు
- ఫ్రీ అండ్ ఫెయిర్‌గా ఎన్నికలు జరిగితే అన్నీ మావేనని నేడు జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది
- ఒక్క పంచాయతీ ఏకగ్రీవమైనా సీట్లివ్వనని బెదిరించడం దివాలాకోరుతనం
- ఎమ్మెల్సీ వర్ల రామయ్య ధ్వజం



అమరావతి(చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి తన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మాటలు విడ్డూ రంగా ఉన్నాయని ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్క పంచాయతీని కూడా ఏకగ్రీవం చేయకూడదని, ఎవరైనా ఏకగ్రీవం చేస్తే భవిష్యత్తులో అసెంబ్లీ టికెట్ ఇవ్వనని సొంత పార్టీ నాయకులను బహిరంగం గానే బెదిరించడం సిగ్గుచేటన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నిక ల్లో ఎవరు గెలవాలి, ఎవరు ఓడాలి అనేది ప్రజలు నిర్ణయిస్తారు తప్ప.. పార్టీ అధినేతలు బెదిరింపులతో నిర్ణయించే విషయం కాదని స్పష్టం చేశారు. ఏకగ్రీవం చేస్తే టికెట్ ఇవ్వనని చెప్పడం ద్వారా జగన్ తన పార్టీ నాయకుల స్వేచ్ఛను, గ్రామ ప్రజల నిర్ణ యాధికారాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా, చట్టవ్యతిరేక పరిస్థితుల్లో జరిగి న ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న జగన్ ముందుగా తన గత పాలనలో జరిగిన స్థానిక ఎన్నికల తీరును ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. జగన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తు న్నాం...మీరు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలుగు విడత ల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఆనాడు ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా జరిగాయా? ప్రతిపక్షాల నామినేషన్ పత్రాలను లాక్కుని అభ్యర్థులను బెదిరించి బలవంతపు ఏకగ్రీవా లు చేసుకున్న చరిత్ర మీది కాదా? పోలీసులను, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన మీరు... ఇవాళ 'ఫ్రీ అండ్ ఫెయిర్' ఎన్నికల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన జగన్ రెడ్డి, ఇవాళ నీతులు మాట్లాడటం ప్రజలను మరోసారి మోసం చేయడానికేనని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

### రక్తచరిత్ర సృష్టించి ఎన్నికలు జరిపి ఇప్పుడు నీతులా?

గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని పంచాయతీ ఎన్నికల్లో దౌర్జన్యాలు, కిడ్నాపులు, బలవంతపు ఏకగ్రీవాలు చేసిన జగన్ రెడ్డి.. నేడు ఎన్నికలు సజావుగా జరిగితే అన్నీ మనవే అంటూ తమ కార్యకర్తలను పచ్చిగా మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నమోదై న అధికారిక కేసుల లెక్కలు చూస్తేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. 1,045 బలవంతపు నామినేషన్ల ఉపసంహరణలు, 182 ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, కిడ్నాప్‌లు 48 భౌతిక దాడులు 160, బెది రింపులు 241, 241 ఆస్తుల విధ్వంసాలు, 3 హత్యాయత్నాలు ఇలాంటి రక్తచరిత్రను సృష్టించిన జగన్‌రెడ్డి నోటి వెంట 'ఫ్రీ అండ్ ఫెయిర్' అనే మాట రావడం హాస్యాస్పదం. రాష్ట్రంలో టీడీపీకి కోటి 30 లక్షల మంది సభ్యులు ఉన్నారు. అలాంటి బలమైన పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేయడానికి వస్తే ఇళ్లకు తాళాలు వేసి కర్రలతో దాడులు చేసి అడ్డుకున్నారు. పుంగనూరులో 85 పంచాయతీలకు గాను 85 ఏకగ్రీవం పెద్దిరెడ్డి మనుషులు కర్రల తో పహారా కాసి చేసిన దౌర్జన్యం చేసి ఏకగ్రీవాలు చేశారు. మాచర్లలో 77 పంచాయతీల్లో 74 ఏకగ్రీవం, పులివెందుల (జగన్ సొంత నియోజకవర్గం)లో 108 గ్రామాల్లో 90 ఏకగ్రీవం, శ్రీకాళహస్తిలో 121లో 71 ఏకగ్రీవం, చంద్రగిరిలో 72లో 34 ఏకగ్రీవం, బనగానపల్లె ప్రాంతాలలో భారీగా దౌర్జన్యపు ఏకగ్రీవా లు. కేవలం ఎనిమిది నియోజకవర్గాల్లోనే ఏకంగా 476 పంచాయతీలను బలవంతంగా ఏకగ్రీవం చేసుకున్న ఘనత జగన్‌ది. ఆనాడు నామినేషన్ పత్రాలను లాక్కుని చించేస్తుంటే, ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తుంటే అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మ గడ్డ రమేష్‌కుమార్ 8 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. ఇదేం ప్రభుత్వ పాలన? ఇదేం ఎన్నికల నిర్వహణ? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటి గా ప్రశ్నించింది వాస్తవం కాదా? నాడు ముఖ్యమంత్రిగా ఉండి ఇంతటి దారుణాలకు పాల్పడిన వ్యక్తి..నేడు ఒక్క ఏకగ్రీవమైనా టికెట్ ఇవ్వను అంటూ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించ డమేనని మండిపడ్డారు.

### నాడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

తెనాలిలో నామినేషన్ వేసేందుకు సిద్ధమైన అభ్యర్థి ఇంట్లోకి ఎక్సైజ్ పోలీసులు మారువేషంలో వెళ్లి తప్పుడు లిక్కర్ బాటిళ్లు పెట్టి అక్రమ కేసులు బనాయించారు. నిమ్మాడలో అచ్చెన్నాయుడు గారి ఇంటిపై అప్పటి వైసీపీ ఇన్‌ఛార్జ్ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో వందలాది మంది కర్రలు, కత్తులు, రాళ్లతో దాడి చేశారు. గొల్లలగుంట (తూర్పుగోదావరి)లో టీడీపీ సర్పంచ్ అభ్యర్థి సబ్బెల్ల పుష్పవతి భర్త శ్రీనివాస్‌రెడ్డిని పట్టపగలే కిడ్నాప్ చేసి మరుసటి రోజు అతికిరాతకంగా చంపేసి పొలాల్లో పడేశారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఉన్న 60 ఏళ్ల మహిళా అభ్యర్థి కొండపనేని వాణి జుట్టు పట్టుకుని కిందకు లాగి కొడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారే తప్ప కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. నరసరావుపేట ఆర్డీవో కార్యాలయంలోనే టీడీపీ నేతలు, కార్యకర్తలపై యథేచ్ఛగా దాడి చేసి నామినేషన్ పత్రాలను చించేశారు. బత్తలపల్లె (అనంతపురం)లో ఎంపీటీసీ నామినేషన్లు వేయకుండా టీడీపీ అభ్యర్థులపై పోలీసుల సమక్షం లోనే కర్రలతో విరుచుకుపడి పత్రాలు ధ్వంసం చేశారు. తొండూరు (పులివెందుల)లో జగన్ సొంత నియోజకవర్గంలో జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకున్న కదిరి అరుణమ్మ భర్తను ఊరి నుంచే తరిమేసి నామినేషన్ పత్రాలు చించివేశారు. మాచర్లలో పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన అప్పటి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమాలపై తురకా కిషోర్‌లపై వైసీపీ గూండాలు కర్రలు, రాడ్లు, కత్తులతో హత్యాయత్నం చేసి కార్లను ధ్వంసం చేశారు. డీఎస్పీ రక్షణలో 30 కిలోమీటర్లు వెళ్లి ప్రాణాలు దక్కించుకోవాల్సిన దుస్థితి కల్పించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని నామినేషన్లు చించేయడం, బలవంతపు ఉపసం హరణలు చేయించడం, ఫోర్జరీలు చేసి దౌర్జన్యంగా ఏకగ్రీవాలు చేసుకోవడమే మీ ఘనత. మీ పాలన మొత్తం రాజ్యాంగ వ్యతి రేకంగా, ప్రజాస్వామ్య విరుద్ధంగా సాగింది. అలాంటి చరిత్ర ఉన్న మీరు నేడు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగితే గెలుస్తాం అంటూ మీ పార్టీ శ్రేణులను మభ్యపెట్టడం సిగ్గుచేటని విమర్శిం చారు. గతంలో చేసిన పాపాలు, సాగించిన రక్తచరిత్రను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేదని, ఇప్పటికైనా బూటకపు మాటలు మాను కోవాలని హితవు పలికారు.

### కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు

జగన్‌రెడ్డికి కనీస రాజకీయ అవగాహన లేదు. అసలు గ్రౌండ్ రియాలిటీ అంటే ఏంటో తెలియకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చూసి చదవడం తప్ప ఆయనకు ఇంకేమీ చేతకాదు. గత ఐదేళ్ల జగన్ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నీ నకిలీవి, బూటకమైనవి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ప్రహసనాలు మాత్రమే. అక్రమాలు, అరాచకాలతో నెగ్గుకొచ్చిన జగన్ నేడు స్వేచ్ఛాయుత ఎన్నికల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తోంది. రాష్ట్ర ప్రజలెవరూ ఈ మోసగాడి మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, చట్టబద్ధంగా జరుగు తాయి. ప్రతిఒక్కరికీ స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు, పోటీ చేసే అవకాశం కల్పిస్తాం. చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అందిస్తున్న సుపరిపాలనను చూసి ప్రజలు మాకు పట్టం కడతారు. ప్రజాతీర్పును గౌరవించే దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే తప్ప పచ్చి అబద్ధాలతో ప్రజలను, సొంత కార్యకర్తలను మభ్యపె ట్టడం మానుకోవాలని హితవు పలికారు.

# స్థానిక ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి గుణపాఠం

- **జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలన అరాచకం**
- **ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు**
- **దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలి**
- **వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్**
- **ఇక ఏటా డీఎస్సీలు నిర్వహించబోతున్నాం**
- **అక్టోబరులో కొత్త పెన్షన్లు..త్వరలో ఇళ్లస్థలాలు**
- **ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నామని వెల్లడి**
- **గోరంట్ల మండలంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన**





గోరంట్ల/శ్రీసత్యసాయి(చైతన్యరథం): తనను గెలిపించిన పెను కొండ నియోజకవర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరవాతే గ్రామాల్లో అడుగు పెడుతున్నానని మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వమని స్పష్టం చేశారు. అక్టోబరు నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలా లు కూడా అందజేయబోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్‌రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ.2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడారు. గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌనివారిపల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పా..ఇపుడు మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. అన్ని గ్రామా ల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తు న్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నాం.. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని తెలిపారు. నాది పెనుకొండే... ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపిడీలు చేయమని చెప్పలేదు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారు. పెనుకొండ అంబే ద్కర్ జంక్షన్, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్, కల్యాణదుర్గం, ధర్మవరం, పులివెందుల ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలి..వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదు.. తాము పక్కా మాస్ అని హెచ్చరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోడ్డూ కూడా నిర్మించ లేదని మండిపడ్డారు. జలజీవన్ మిషన్ నిధులు కూడా వినియోగించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. ఇకపై ఏటా డీఎస్సీలు నిర్వహించి ఉపా ధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు 2014-19లో పులివెందు లకు సాగునీరు ఇచ్చిన సీఎం చంద్రబాబుదేనన్నారు. ఇపుడు పులివెందులకు తాడునీరు కూడా అందించబోతున్న ఘనత కూడా ఆయనేదనని తెలిపారు. గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్లలోనే చేపట్టామని తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి అయితే..విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని ధ్వజమెత్తారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

## 30న డీఎస్సీ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ గర్జన

విశాఖపట్నం(చైతన్యరథం): పారదర్శకంగా నిర్వహించబడిన మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై దుష్ప్రచారాన్ని ఖండి స్తూ 2025 మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ పోరాట సమితి(ఎంఏపీఎస్) ఆధ్వర్యంలో "అసత్య ఆరోపణలపై ఆత్మగౌర వ గర్జన" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా బాధ్యులు గంగా భవాని, సహనాజ్, టి.కోటి తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం విశాఖపట్నంలో విక్టరీ ఎట్ సీ నుంచి ఆర్కే బీచ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం జిల్లా కేంద్ర పౌర గ్రం థాలయంలో ఎంఏపీఎస్ సభ్యులు ఆవిష్కరించారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల ప్రతిభను, అర్హతను, ఏళ్ల తరబడి వారు చేసిన అక్షర శ్రమను కించపరిచే విధంగా జరుగుతున్న ప్రచారాలు తీవ్రంగా బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రతిభ, కష్టంతో పోటీ పరీక్షలో విజయం సాధించిన ఉపా ధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ప్రతి ఉపాధ్యాయుడు ఈ ర్యాలీలో పాల్గొని తమ ఐక్యతను, ఆత్మగౌర వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఎంపికైన ఉపాధ్యాయులకు మద్దతుగా ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానం పలికారు.

## కోదాడ మృతులకు మండిపల్లి సంతాపం




అమరావతి(చైతన్యరథం): సూర్యాపేట, కోదాడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై సంతాపం తెలిపారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రైవేటు బస్సు భద్రతా ప్రమాణాలు, డ్రైవర్ల అప్రమత్తత విషయం లో రాజీ పడకూడదు. రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించేలా అధికారులు మరింత కఠినంగా పర్యవేక్షించాలి. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యతగా అన్ని బస్సుల యాజ మాన్యం, డ్రైవర్లు వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.

# ప్రతి నేతన్నకూ రెండో విడత సాయం

- **కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చాయి**
- **ఈ నెలాఖరు వరకూ లబ్ధిదారుల ఎంపిక**
- **ఆ వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం**
- **చేనేత జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి**



పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్యరథం): మగ్గం నేసే ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ నెలాఖరు వరకూ రెండో విడత లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఆ వెంటనే అర్హుల బ్యాంకు ఖాతాల్లో రూ.25 వేల ఆర్థిక సాయం జమ చేస్తామని వెల్లడించారు. నేతన్నల కళ్లలో ఆనందం చూడాల న్న ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్నలసేవలో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ అపోహలు సృష్టిస్తోందని, ఆ పార్టీ నేతల ట్రాప్‌లో నేతన్నలు పడొద్దని పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా పెను కొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయం తరవా త అత్యధికంగా చేనేత వృత్తిపై అత్యధిక ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఉపాధిని 365 రోజుల పాటు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. 2014-19 పాలనా కాలంలో మొట్టమొదటిసారిగా 50 ఏళ్లు నిండిన చేనేతలకు ఎన్టీఆర్ భరో సా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే నేతన్నలకు ఇచ్చే రూ.3 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 86 వేల మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేశామన్నారు. మగ్గం నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గం నేసే నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 51,952 మంది నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇవ్వనున్నా చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో నేతన్నల సేవలో పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో మొదటి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చాయని, ప్రస్తుతం ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించే కార్యక్ర మం జరుగుతోందని తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు కార్యక్ర మంలో ఈ నెలాఖరులో పూర్తవుతుందని, ఆ వెంటనే రెండో విడతలో భాగంగా మిగిలిపోయిన అర్హులకు రూ.25 వేలు అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క నేతన్నకూ నేతన్న ల సేవలో పథకం వర్తింప చేస్తామని స్పష్టంచేశారు. నేతన్నలకు మేలు చేయడం ఇష్టంలేని గొడ్డలి పార్టీ నాయకులు కుట్రలకు తెరతీశారని మండిపడ్డారు. ఈ పథకం అమలుపై తప్పుడు ప్రచా రం చేస్తూ అపోహాలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నేతన్నలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైసీపీ ట్రాప్‌లో పడొద్దని పిలుపునిచ్చారు.

# జయహో బీసీ నినాదం కాదు.. టీడీపీ విధానం

- 1987లోనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు రాజకీయ అధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌ది
- బీసీలను 'బ్యాక్‌వర్డ్ క్లాస్' స్థాయి నుంచి రాష్ట్రానికే 'బ్యాక్‌బోన్'గా మార్చింది చంద్రబాబే
- గత ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీ రిజర్వేషన్లను 24%కి తగ్గించి 16,800 పైగా పదవులకు దూరం చేశారు
- మిథున్‌రెడ్డి వంటి సొంత సామాజికవర్గ నేతల కింద బీసీ నాయకులను బానిసల్లా మార్చారు
- స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు చింపేసి బలవంతపు ఏకగ్రీవాలు చేసి చెడు సాంప్రదాయాన్ని జగన్ ప్రారంభించారు
- ఎంపీ చింతకాయల విజయ్ ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): బీసీల గురించి కొత్తగా వచ్చి చాలా మంది ఏదేదో మాట్లాడుతున్నారు.. వారంతా ముందుగా తెలుగు దేశం పార్టీ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని టీడీపీ ఎంపీ చింతకాయల విజయ్ హితవుపలికారు. 1983లో స్వర్గీయ ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పుడే బడుగు, బలహీన వర్గాల కంటి మంటల నుంచే ఈ పార్టీ పుట్టిందని స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా టీడీపీకి, బీసీలకు మధ్య విడదీయలేని అనుబంధం ఉందన్నారు. అది కేవలం రాజకీయ సంబంధం కాదని, తల్లిబిడ్డల బంధం లాంటిదని పేర్కొన్నారు. బీసీల కష్టాల్లో టీడీపీ అండగా నిలిచిందని, వారి అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. పసుపు జెండా అంటే బీసీలకు ఆత్మీయత.. బీసీల అండ తెలుగుదేశం పార్టీకి కొండంత బలమని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా తమ కుటుంబంలో భాగంగా చూసిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీసీ అంటే 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అని మాత్రమే చూస్తారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు హయాంలోనే బీసీలను రాష్ట్రానికి వెన్నెముకగా 'బ్యాక్‌బోన్ క్లాస్'గా అన్ని రంగాల్లోనూ బెస్ట్ క్లాస్‌గా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు.

**బీసీలకు సముచిత స్థానం**

1987లోనే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా నిర్ణయాధికార స్థానాల్లో కూర్చోబెట్టిన ఘనత టీడీపీది. స్థానిక సంస్థల్లో దాదాపు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పొలిట్‌బ్యూరోలో, క్యాబినెట్‌లో బీసీలకు సముచిత స్థానం కల్పించారు. ఒక సాధారణ బీసీ వర్గానికి చెందిన తనను నేడు రాజ్యసభ సభ్యుడిగా చట్టసభకు పంపారంటే అది చంద్రబాబు, లోకేష్ గారి గొప్ప మనసు, టీడీపీ విధానాల వల్లే సాధ్యమైంది. బీసీ కులవృత్తులను బలోపేతం చేసి, వారి ఆర్థిక స్వావలంబన కోసం 'ఆదరణ' వంటి విప్లవాత్మక పథకాలను తీసుకొచ్చి



అన్ని బీసీ కులాలకు అండగా నిలిచింది చంద్రబాబు గారే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప ఏనాడూ నిర్ణయాధికారంలోకి రానివ్వలేదు. ఇక వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదు. వారికి మేలు చేశామని ప్రగల్భాలు పలుకుతూ వాస్తవానికి వారిని బానిసల్లా చూస్తూ కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకున్న దారుణ దృశ్యాలను రాష్ట్ర ప్రజలంతా చూశారు. ఆంధ్రప్రదేశ్ అయినా, తెలంగాణ అయినా బీసీ నాయకులను అగ్రభాగాన నిలిపి కీలక నిర్ణయాల్లో వారిని భాగస్వాములను చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. బడుగు బల హీన వర్గాల సంక్షేమం, రాజకీయ ఎదుగుదల కేవలం టీడీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

**బీసీలను ఊచకోత కోయించింది జగన్‌రెడ్డే**

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీసీలపై జరిగిన అరాచకాలు, దాడులు, హత్యలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి ఏ మాత్రం లేదని విమర్శించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన 15 ఏళ్ల అమర్నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడిని సజీవ దహనం చేస్తే కనీసం స్పందించని వ్యక్తి జగన్‌రెడ్డి. ప్రొద్దుటూరులో జగనన్న కాలనీ భూ అక్రమాలను బయటపెట్టారని నందం సుబ్బయ్య అనే బీసీ నాయకుడిని నడి రోడ్డుపై దారుణంగా తల నరికి చంపేశారు. మాచర్లలో చంద్రయ్య అనే బీసీ కార్యకర్తను రోడ్డుపై పడేసి ప్రాణాలు తీశారు. బీసీలను ఇలా ఊచకోత కోస్తుంటే జగన్‌రెడ్డి ఏనాడూ నోరు విప్పలేదు. నందం సుబ్బయ్య కుటుంబం రోదిస్తుంటే నారా లోకేష్ తక్షణమే వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. చంద్రయ్య చనిపోయినప్పుడు చంద్రబాబు స్వయంగా వెళ్లి పాడె మోసి 'ఇది నా కుటుంబం' అంటూ ఆదుకున్నారని తెలిపారు.

**బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించిన జగన్‌రెడ్డి**

50కి పైగా బీసీ కార్పొరేషన్లు పెట్టామని గొప్పలు చెప్పుకున్న జగన్‌రెడ్డి ఏ ఒక్క కార్పొరేషన్‌కైనా సొంత కార్యాలయం, కుర్చీ ఇచ్చారా? ఒక్క రూపాయి నిధులైనా కేటాయించారా? బీసీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి బీసీ రుణాలను పూర్తిగా నిలిపివే శారు. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టకుండా డార్క్‌లో ఉంచి పరిపాలన సాగించారు. స్థానిక సంస్థల్లో టీడీపీ ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలను రాజకీయంగా అగ్రస్థానంలో నిలబెడితే, 2020లో జగన్‌రెడ్డి కుట్రపూరితంగా రిజర్వేషన్లను 23.14 శాతానికి తగ్గం చేశారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు దక్కాల్సిన దాదాపు 16,800 రాజకీయ పదవులు గల్లంతయ్యా యి. బీసీ అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'బ్యాక్‌బోన్ క్లాస్' అని నిరూపించిన ఏకైక నాయకుడు చంద్రబా బు. బీసీల ఆర్థికాభివృద్ధికి, రాజకీయ ప్రాధాన్యతకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. వైసీపీ ప్రభుత్వం తగ్గించిన బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్‌లో చారిత్రక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది. ఈ నిర్ణయంతో స్థానిక సంస్థల్లో దాదాపు 54 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులుగా, నాయకులుగా ఎదిగే గొప్ప అవకాశం దక్కిందని వివరించారు.

**బీసీలను అత్యున్నత పదవుల్లో కూర్చోబెట్టింది చంద్రబాబే**

1995 నుంచే బడుగు బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇచ్చిన ఘనత చంద్రబాబుది. ఎర్రన్నాయుడుని కేంద్ర మంత్రిగా, జి.ఎం.సి.బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్‌గా అత్యున్నత స్థానాల్లో కూర్చోబెట్టింది తెలుగు దేశం పార్టీయే. గత ప్రభుత్వంలో సీనియర్ బీసీ నేత కింజరాపు అచ్చెన్నాయుడు ఇంటిపై తెల్లవారుజామున నాలుగు గంటలకే పోలీసులు గోడలు దూకి సర్జరీ జరిగిన సమయంలో కోవిడ్ ఉన్నా కనికరం లేకుండా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. రామతీర్థం పర్యటన సందర్భంగా ఉత్తరాంధ్ర బీసీ నేత కిమిడి కళా వెంకట్రావుపై అక్రమంగా హత్యాయత్నం కేసు బనాయించి రాత్రికి రాత్రే అరెస్ట్ చేశారు. విశాఖలో దివంగత సబ్బం హరి ఇంటి ప్రహరీని కూల్చివేసి తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారు. మంగళగిరి దగ్గర కార్పొరేషన్ ప్రమాణ స్వీకార సభలో సరైన ఆహారం కూడా అందించకపోవడంతో ఆహారం వికటించి బీసీ నేతలు ఆసుపత్రుల పాలైన విషయాన్ని ఎవరూ మర్చిపోలేరు. ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాంతాల్లో వై.వి.సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి లాంటి వారిని పెత్తం దార్లుగా పెట్టి, బీసీలను వారి కాళ్ల దగ్గర బానిసల్లా కూర్చో బెట్టుకు న్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీలపై దాదాపు 26 వేల ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి వేధించడమే కాకుండా 300 మంది బీసీలను పొట్టనబెట్టుకున్నారు. వైసీపీలో బీసీలను కేవలం బానిస ల్లా చూస్తే... తెలుగుదేశం పార్టీలో మాత్రం పార్టీ అధినేత ముందు అడిగే స్వేచ్ఛ, గౌరవం బీసీలకు ఉన్నాయి. బడుగు బలహీన వర్గా ల ఆత్మగౌరవానికి, రాజకీయ సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

**బీసీలను పావులుగా వాడుకుని వదిలేశారు**

బడుగు, బలహీన వర్గాలు ఎవరి కిందో సామంతరాజుల పాలనలో బానిసలుగా బతికే రోజులు పోయాయి. బీసీల ఆర్థికా భివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచే దిశగా కేంద్రంలో బీసీ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబా బు, మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల తలసరి ఆదా యం పెంచడమే లక్ష్యంగా భారీ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఉత్తరాం ధ్రలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్లు, భోగాపురం వద్ద అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం వంటి భారీ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది బీసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి. గత వైసీపీ పాలనలో బీసీలను కేవలం ఇళ్లపై దాడులు చేయడానికి, గొడవలు సృష్టించ డానికే వాడుకున్నారు. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి లాంటి పెద్దలు ఏనాడైనా దాడులకు వెళ్లారా? కేవలం బీసీలనే పావులుగా వాడుకుని వారి జీవితాలను నాశనం చేశారు. అందుకే ఆ నియంతృత్వ పాలనకు ప్రజలు 11 సీట్లతో బుద్ధి చెప్పారని మండిపడ్డారు.

**వేధింపులకు గురైన ప్రతి బీసీ కుటుంబానికి అండ**

గత ప్రభుత్వంలో నష్టపోయిన, వేధింపులకు గురైన ప్రతి బీసీ కుటుంబాన్ని ఆదుకుంటామని 'యువగళం' పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా ద్వారా దాదాపు 8,300 పైగా రాజకీయ పదవులు బీసీ మహిళలకే దక్కబోతున్నాయి. ఇది మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత గౌరవమని తెలిపారు. ఐదేళ్ల పాలనలో బీసీ కార్పొరేషన్లకు నిధులు, కుర్చీలు ఎందుకు ఇవ్వలేదు? బీసీ రుణాలు, ఆదరణ పథకాన్ని ఎందుకు అటకెక్కించారు? చేసిన స్కాములు, అరాచకా లను కప్పిపుచ్చుకోవడానికి బీసీ కార్డును వాడుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర నుంచి వచ్చిన ఒక సాధారణ బీసీ నేతగా నన్ను గుర్తించి రాజ్యసభకు పంపిన ఘనత టీడీపీది. బీసీలను వాడుకుని వదిలేసిన జగన్‌రెడ్డిని, వైసీపీని రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలే రాజకీయంగా సమాధి కట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

**లిక్కర్ స్కామ్ కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు కేసులంటూ నాటకాలు**

ఇప్పుడు లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు బయటకు వస్తుంటే, కేంద్ర దర్యాప్తు సంస్థలు (ఈడీ) విచారణ చేస్తుంటే, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీసీలపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ కొత్త నాటకానికి తెరతీస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమ ఏకగ్రీవాల కోసం దౌర్జన్యాలు చేయడం, అభ్యర్థుల నామి నేషన్ పత్రాలను లాక్కొని చింపేయడం వంటి అప్రజాస్వామిక సంస్కృతిని సృష్టించింది జగన్‌రెడ్డి ప్రభుత్వమే. బెదిరింపులు, భయానక వాతావరణంతోనే అప్పట్లో ఎన్నికలు నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అలాంటి అరాచకాలకు తావు దదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో పటిష్టమైన శాంతిభద్రతల నడుమ ఎన్నికలు అత్యం త పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా చంద్రబాబు, నారా లోకేష్ కల్పిస్తు న్న ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బడుగు బలహీ న వర్గాల నాయకత్వాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# విజయవంతంగా అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు

**సందర్శించిన టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు**

తిరుపతి (చైతన్యరథం): అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు విజయవంతంగా జరుగుతు న్నాయి. బుధవారం పోటీలను వీక్షించడానికి టీటీడీ బోర్డు ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, తిరుపతి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జేబీ శ్రీనివాసులు వచ్చారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వారికి స్వాగతం పలికారు.

ఎస్వీ క్యాంపస్ స్కూల్‌లో అనకాపల్లి, మన్యం జిల్లాల మధ్య జరిగిన సెమీఫైనల్ అండర్-23 పురుషుల వాలీబాల్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న అండర్-23 బాపట్ల జిల్లా, కృష్ణా జిల్లా, మన్యం జిల్లా, కడప జిల్లా కబడ్డీ పోటీలను సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడీ బోర్డు ఛైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు. అన్ని క్రీడా పోటీలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

శాప్ ఛైర్మన్ రవినాయుడు మట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు రెండురోజులుగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 వేల మంది క్రీడాకారులు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, శాప్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



# గంజాయి సంస్కృతిని విస్తరించింది గొడ్డలిపార్టీనే

- యువత భవిష్యత్తుతో జగన్‌రెడ్డి ఆడుకున్నారు
- రాష్ట్ర ప్రగతిని, బీసీల అభ్యున్నతిని అడ్డుకునేందుకు తాడేపల్లి పెత్తందారు కుట్రలు
- జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు, అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- అసెంబ్లీలో ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులపై చర్చ పెడితే వైసీపీ ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదు?
- 2023లో 54 మండలాల్లో కరువు వస్తే నాటి జగన్ ప్రభుత్వం రైతులకు ఏం సహాయం చేసింది?
- గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పట్టించుకోకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేశారు
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం చేసి రైతాంగాన్ని అప్పులపాలు చేశారు
- నేడు సీమతో సహా రాష్ట్రంలో ప్రాజెక్టులకు గడువు నిర్ణయించి పూర్తి చేసేందుకు చంద్రబాబు కృషిచేస్తున్నారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితోనే నేడు ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాం
- పట్టిసీమ ఉండబట్టే ఆ ప్రభావాన్ని తట్టుకుని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందించగలుగుతున్నాం
- లిక్కర్ స్కామ్‌లో కారుమూరిని ఆధారాలతో అరెస్టు చేస్తే దానిని బీసీలపై దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదం
- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విపత్తులు, సంక్షోభాలు వచ్చినప్పుడు ప్రజలను ఎలా ఆదుకోవాలి, భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలనే దూరదృష్టితో సమర్థవంతంగా పని చేసే ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో అనేది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైన సమస్య కాదు, ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని దెబ్బతీసింది. వర్షపాతం తగ్గినప్పటికీ కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. తొలి ప్రాధాన్యతగా తాగునీటి అవసరాలు తీర్చడం, ఆపై ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం అసెంబ్లీలో బహిరంగ చర్చ పెడితే వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ ముఖం చాటేశారు. ప్రజా సమస్యలపై నిబద్ధత ఉంటే అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదు? ఇంట్లో కూర్చుని కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రెస్‌మీట్లు పెట్టి కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

### నాడు కరువొస్తే రైతులను పట్టించుకోలేదు

2023లో 54 మండలాల్లో కరువు వచ్చినా జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అతివృష్టి, అనావృష్టి, తుపానుల వల్ల రైతాంగానికి దాదాపు నైజ20,000 కోట్ల నష్టం వాటిల్లితే..విదిల్చింది కేవలం రూ.1,600 కోట్లు మాత్రమే. అసెంబ్లీకి వస్తే ఐదేళ్ల పాపాలు, వైఫల్యాలు బయట పడతాయనే భయంతోనే జగన్ రాలేదు. గత ఐదేళ్లలో రాయల సీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు వైసీపీ ఖర్చు చేసింది కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.13,500 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబా బు స్పష్టమైన గడువులు నిర్ణయించి ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళుతున్నారని వివరించారు.

### కూటమి పాలనలో వేగంగా సాగునీటి ప్రాజెక్టులు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల ను నిర్వీర్యం చేసి రైతాంగాన్ని అప్పులపాలు చేసిన జగన్ రెడ్డికి ఇరిగేషన్, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితోనే నేడు రాష్ట్రంలో కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని స్పష్టం చేశారు. ఆనాడు పట్టిసీమ ప్రాజెక్టు ను అవహేళన చేసి పంపులను ఉల్లిపాయల కాటాకు వేయాలం టూ జగన్ మాట్లాడిన మాటలు అసెంబ్లీ రికార్డుల్లో ఉన్నాయి. నేడు అదే పట్టిసీమ ఉండబట్టే ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకుని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందించగలుగుతున్నాం. హంద్రీ-నీవా ప్రాజెక్టుపై రూ.3,800 కోట్లు ఖర్చు చేసి కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు వరప్రసాదంగా మార్చాం. చిత్తశుద్ధితో పనిచేసి కుప్పం, పులివెందుల వరకు నీళ్లు తీసుకెళ్లిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. రిజర్వాయర్లలో నీటి నిల్వలను పెంచడంతో పాటు తుంగభద్రకు 33 గేట్లను విజయ వంతంగా బిగించాం. గత ప్రభుత్వం రద్దు చేసిన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రాయలసీమ రైతులకు తిరిగి పునరుద్ధరించాం. రూ.8,000 కోట్ల వెలిగొండ ప్రాజెక్టుకు వైసీపీ ఐదేళ్లలో కేవలం రూ.800 కోట్లే విదిల్చింది. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం చెల్లించి త్వరలోనే సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయబోతోంది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా అనకాపల్లి వరకు నీటిని తరలించే ప్రక్రియను త్వరలోనే సీఎం ప్రారంభించనున్నారు. ఇది ఉత్తరాంధ్రకు వరం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను గుర్తించి, నిధులు కేటాయిస్తూ 2029 నాటికి వాటన్నింటినీ పూర్తి చేయడ మే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

### రాయలసీమకు జగన్‌రెడ్డి తీరని ద్రోహం చేశారు

జగన్ తన స్వార్థం కోసం, అనుయాయులకు దోచిపెట్టేందుకు రాయలసీమలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి తీరని ద్రోహం చేశారు. పోలవరం ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించి డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి ప్రాజెక్టు వ్యయం పెరగ డానికి కారణమయ్యారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు లు కడుతుంటే తలొగ్గి కళ్లు మూసుకుని నిద్రపోయి ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. అన్నమయ్య ప్రాజెక్టులో ఇసుక దోపిడీ వల్ల గేట్లు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే జగన్ పట్టించుకోలేదు. పీఎం ఫసల్ బీమా యోజనకు గత ప్రభు త్వం పెట్టిన రూ.1,900 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించి రైతులకు మళ్లీ బీమా రక్షణ కల్పించింది. రైతులు, కౌలు రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తున్నాం. మార్కెట్లో నష్టాలు వచ్చినప్పుడు చిత్తూరు మామిడి రైతులు, గుంటూరు మిర్చి రైతులు, పొగాకు రైతులకు ప్రభుత్వం అదనపు నిధులు ఇచ్చి ఆదుకుంది. జే-ట్యాక్స్', అడ్డగోలు రెగ్యులేషన్లతో దోపిడీ చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ అందిస్తూ ఆదుకుంటోంది. గతంలో వ్యవసాయాన్ని, సాగునీటి రంగాలను దోచుకున్న వైసీపీ నేతలు.. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. వారి అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని హితవుపలికారు.

### బీసీల ద్రోహి జగన్‌రెడ్డి.. కూటమి పాలనలో మేలు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే జగన్‌రెడ్డి బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న న్యాయాన్ని వివరించారు. అసెంబ్లీలో 34 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే జగన్ కనీసం మద్దతు ఇవ్వకుండా పారిపోయారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి దాదాపు 16,800 మంది బీసీల రాజకీయ అవకాశాలను కాలరాశారు. సొంత కేసుల కోసం ప్రభుత్వ ధనంతో కోట్లాది రూపాయల లాయర్లను పెట్టుకున్న జగన్, బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కోర్టుల్లో ఒక్క సమర్థుడైన లాయర్‌ను కూడా నిలబెట్టలేదు. ఆనాడు బీసీల హక్కుల కోసం సుప్రీంకోర్టు వరకు పోరాడింది చంద్రబాబే. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బీసీల్లో రాజకీయ నాయకత్వాన్ని పెంచా లని, వారి సమస్యలను వారే ప్రశ్నించేలా చేయాలని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎంతోమందిని నాయకులుగా, కేంద్ర-రాష్ట్ర మంత్రులుగా తీర్చిదిద్దారని వివరించారు.

### బీసీ సబ్‌ప్లాన్ నిధులు జగన్‌రెడ్డి దారిమళ్లించారు

2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొదటిసారిగా ప్రత్యేక 'బీసీ సబ్-ప్లాన్' తీసుకొచ్చి నిధులు ఖర్చు చేస్తే..జగన్ తన ఐదేళ్ల పాలనలో దాదాపు రూ.లక్ష కోట్ల బీసీ నిధులను దారిమళ్లించి బీసీలకు తీవ్ర ద్రోహం చేశారు. బీసీ కులవృత్తులకు వెన్నుదన్నుగా నిలిచిన 'ఆదరణ' పథకాన్ని రద్దు చేసి వారి జీవనోపాధిని దెబ్బతీశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల భూములను బలవంతంగా లాక్కొని అన్యాయం చేశారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 300 మంది బీసీలను దారుణంగా ఊచకోత కోశారు. నడిరోడ్డుపై మాచర్లలో తోట చంద్రయ్య గొంతు కోసినప్పుడు, రేపల్లెలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల అమాయక విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి సజీవ దహనం చేసినప్పుడు జగన్‌కు బీసీల సంక్షేమం గుర్తురాలేదా? ప్రశ్నిం చిన బీసీ నాయకులపై అక్రమ కేసులు, హత్య కేసులు బనాయించి జైళ్లకు పంపినప్పుడు మేము బీసీలమని జగన్‌కు కనిపించలేదా? బీసీ నేత గౌతు శిరీషపై వేధింపులు, అనేకమంది బీసీ నాయకు లపై అక్రమ కేసులు బనాయించినప్పుడు జగన్ సంక్షేమం ఎక్కడకు పోయింది? వైసీపీ 11 రాజ్యసభ సీట్లలో కేవలం నలుగురికే అవకాశం ఇస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించిన 6 రాజ్యసభ స్థానాల్లో ఏకంగా 3 స్థానాలను (50%) బీసీ సోదరులకే ఇచ్చి చంద్రబాబు గౌరవించారు. జగన్ హయాంలో బీసీలను మంత్రులుగా చేసినా వారిని కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకుని అవమానించారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్‌ను వైవీ సుబ్బారెడ్డి కాళ్ల దగ్గర కూర్చోబెట్టిన ఘటన రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రమేయంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆధారాలతో విచారణ చేస్తుంటే దాన్ని బీసీలపై దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదం. రోడ్డు ప్రమాదంలో ఒక అమాయక యాదవ యువకుడు ప్రాణాలు కోల్పోతే, బాధితు డికి న్యాయం చేయాల్సింది పోయి కేసును తారుమారు చేసేందుకు మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు ప్రయత్నించడం దుర్మార్గం. నేరాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. బాబాయ్ హత్య నుంచి తాత్కాలికంగా తప్పించు కోవడానికి గొడ్డలి రాజకీయాలు, నాటకాలు ఆడితే ప్రకృతి ధర్మం తప్పక శిక్షిస్తుంది. బీసీలకు ఇచ్చిన పథకాలను రద్దు చేసి వారిని అణచివేసిన జగన్‌రెడ్డికి బీసీల గురించి మాట్లాడే ఏ అర్హత లేదని స్పష్టం చేశారు.

### గంజాయి, డ్రగ్స్‌కు కేరాఫ్ వైసీపీ పాలన

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఆంధ్రప్రదేశ్ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును బలితీసుకుని ఇప్పుడు ప్రెస్ మీట్లు పెట్టి అభూత కల్పనలు మాట్లాడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. విలీనం పేరుతో ఎయిడెడ్ పాఠశాలలను మూసివేసి విద్యా వ్యవస్థను నాశనం చేసి యువత భవిష్యత్తుతో ఆడుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సంస్కృ తిని విస్తరింపజేసింది వైసీపీ నాయకులే. గుజరాత్ ముంద్రా పోర్టులో దొరికిన వేల కోట్ల డ్రగ్స్ మూలాలు కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి వైపే చూపించాయి. దాదాపు రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడి కల్తీ, విషపూరిత మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశారు. హత్య చేసిన సొంత ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడింది, తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో ఆడబిడ్డపై అఘాయిత్యం జరిగితే పట్టించుకోని చరిత్ర జగన్‌ది. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులను సీబీఐ అరెస్ట్ చేయ కుండా అడ్డుకున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

### గంజాయి, డ్రగ్స్ మూలాల పెకిలివేతకు 'ఈగల్' విభాగం

అద్దంకి ఘటనలో పోలీసులు ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లోని సగం అంశాలను వక్రీకరించి జగన్ డ్రామాలు ఆడుతున్నారు. గంజాయి తరలిం పుపై దాడి జరిగిన క్రమంలో నిందితుడు పారిపోతుంటే జరిగిన ఘటనను తప్పుదోవ పట్టిస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం ఇప్పటికే శాఖాపరమై న చర్యలు తీసుకుంది. తప్పు చేస్తే సొంత పార్టీ వారైనా, అధికారు లైనా ఉపేక్షించేది లేదు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మూలాలను సమూలంగా పెకలించివేయడానికే ప్రత్యేకంగా 'ఈగల్' విభాగాన్ని ఏర్పాటు చేశాం. జగన్ పాలనలో భయపడి పారిపోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల చొరవతో దేశంలోనే 25% పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్‌కు ఆకర్షించి సుమారు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడు లకు బాటలు వేశాం. తద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం. జగన్ తన మేనిఫెస్టోలో 85% హామీలను తుంగలో తొక్కారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి వీధివీధినా మద్యం ఏరులై పారించారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల హామీల్లో 95% అమలు దిశగా అడుగులు వేసింది. 16,347 పోస్టుల తో మెగా డీఎస్సీ ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కల సాకారం చేశాం. విద్యుత్ ట్రూ-అప్ భారాన్ని తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాం. 'తల్లికి వందనం' పథకాన్ని అర్హులైన ప్రతి విద్యార్థికి వర్తింపజేస్తున్నాం. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదికగా సిద్ధంగా ఉంటే, జగన్ అసెంబ్లీకి రాకుండా ప్రెస్ మీట్లు పెట్టి ప్రభుత్వంపై బుదరజల్లుతున్నాడు. కనీసం స్వాతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండాను ఎగరేయాలనే కనీస ఇంగితం, దేశభక్తి లేని వ్యక్తి ప్రజా స్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరం. ప్రజలకు పూర్తి జవాబుదారీతనంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

# గ్రామ వికాసం

"భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉంది" అని మహాత్మా గాంధీ చెప్పిన మాటను ఆచరణలో చూపించాలంటే గ్రామీణాభివృద్ధి బలోపేతం కావాలి. గ్రామం బలపడితేనే రైతు బలపడతాడు. రైతు బలపడితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ఈ సూత్రాన్నే మార్గదర్శకంగా తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలోని గ్రామీణాభివృద్ధి-గ్రామీణ నీటి సరఫరా శాఖ రెండేళ్లలో సాధించిన విజయాలు గ్రామీణ ఆంధ్రప్రదేశ్ రూపురేఖలను మార్చే దిశగా పయనిస్తున్నాయి.

గత ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి అనేది నిధుల కొరత, పనులు నిలిచిపోవడం, ఉపాధి అవకాశాల లేమితో వెనుకబడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తోంది.




ఉపాధి, మౌలిక వసతులు, తాగునీరు, పశుసంవర్ధక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అన్ని రంగాలను ఒకే దిశలో అనుసంధానం చేస్తూ సమగ్ర గ్రామీణాభివృద్ధి నమూనాను అమలు చేస్తోంది.

## చంద్రబాబు మార్గదర్శకం... పవన్‌కల్యాణ్ కార్యాచరణ

### గ్రామీణాభివృద్ధిలో సువర్ణాధ్యాయం

### ఉపాధి హామీ పథకం నుంచి తాగునీటి వరకు

### పల్లెల్లో కూటమి ప్రభుత్వ ప్రగతి పరుగులు



### ఉపాధి హామీ...
### పేద కుటుంబాలకు అండగా

గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడం ఏ ప్రభుత్వానికైనా ప్రధాన బాధ్యత. దీనిని కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్వర్తించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల గ్రామీణ కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం సాధారణ విషయం కాదు. దాదాపు 19.95 కోట్ల పని దినాలు సృష్టించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చింది. అంతేకాదు కార్మికులకు రూ.4,330 కోట్ల వేతనాలను నేరుగా చెల్లించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచింది. ఉపాధి హామీ పథకం కేవలం కూలి పనులకు పరిమితం కాకుండా గ్రామాల శాశ్వత అభివృద్ధికి ఉపయోగపడే ఆస్తుల సృష్టికి వేదికగా మారింది.



### పశుసంపదకు ప్రాధాన్యం...
### రైతుకు అదనపు ఆదాయం

వ్యవసాయం మాత్రమే కాదు, పశుసంపద కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలక బలం. దీనిని గుర్తించిన ప్రభుత్వం 22,500 మినీ గోకులాల నిర్మాణం చేపట్టి పశుపోషణకు కొత్త ఊతం ఇచ్చింది. అదే సమయంలో 15వేల నీటితొట్టెలు, కుంటలు ఏర్పాటు చేయడం ద్వారా పశువులకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంది. రానున్న కాలంలో మరో 26వేల మినీ గోకులాలు, 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేయడం ద్వారా పశుసంపద అభివృద్ధిని మరింత విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇది రైతు ఆదాయాన్ని పెంచే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం.

### నీటి సంరక్షణతో వ్యవసాయానికి బలం

భూగర్భ జలాలు పడిపోవడం దేశవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో 1.2 లక్షల వ్యవసాయ నీటి సంరక్షణ పనులు చేపట్టడం విశేషం. వర్షపు నీటిని భూగర్భంలోకి పంపించే చర్యలు, చెక్‌డ్యామ్‌లు, ఫామ్‌పాండ్లు, నీటి నిల్వ నిర్మాణాలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి భద్రతకు దోహదపడుతున్నాయి. నీటి సంరక్షణ అంటే కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు... భవిష్యత్ వ్యవసాయానికి బీమా కూడా.

### గ్రామీణ రహదారులతో అభివృద్ధికి కొత్త దారి

ఉపాధి హామీ నిధులు, గ్రామాభివృద్ధి నిధులను సమన్వయం చేస్తూ వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు నిర్మించడం ద్వారా ప్రభుత్వం అభివృద్ధికి కొత్త వేగం ఇచ్చింది. ఇప్పుడు పల్లె పండుగ 2.0 కింద 53,382 అభివృద్ధి పనులు, 8,571 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు నిర్మించే ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇది గ్రామాన్ని మార్కెట్‌తో, రైతును వినియోగదారుడితో అనుసంధానం చేసే కీలక అడుగు.

### స్వచ్ఛ గ్రామాల దిశగా మరో అడుగు

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ఒక యూనిట్ నుంచి 25 యూనిట్లకు విస్తరిం చడం గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేసింది. ప్లాస్టిక్ వ్యర్థాలు, పొడి చెత్తను శాస్త్రీయంగా సేకరించే వ్యవస్థ గ్రామాల్లో పరిశుభ్రతను పెంచుతోంది.

### తాగునీటికి భారీ ప్రణాళికలు

గ్రామీణాభివృద్ధి అంటే కేవలం రోడ్లు కాదు... ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు కూడా. అందుకే ప్రభుత్వం ఐదు జిల్లాల్లో రూ.7,910 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించింది. వీటి ద్వారా తక్షణం దాదాపు ఒక కోటి గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. దీర్ఘకాలంలో 1.21 కోట్ల మందికి 30 సంవత్సరాలపాటు నీటి భద్రత కల్పించేలా ప్రణాళికలు రూపొందించడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ప్రకాశం జిల్లాలో రూ.1,290 కోట్ల మార్కాపురం మెగా వాటర్ గ్రిడ్, 593 గ్రామీణ ఆవాసాలకు శుద్ధమైన తాగునీరు, అదనంగా రూ.2,500 కోట్ల రెండు భారీ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు ఆ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాయి.

### సాంకేతికతతో నీటి నాణ్యత పర్యవేక్షణ

తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 1,400 మంది అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, రియల్‌టైమ్ మానిటరింగ్, తప్పనిసరి నీటి నాణ్యత పరీక్షలు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహణ వ్యవస్థను అమలు చేయడం ద్వారా ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. అదే సమయంలో జల్‌జీవన్ మిషన్ 2.0 ద్వారా మిగిలిన గ్రామీణ కుటుంబాలకూ కుళాయి కనెక్షన్లు అందించి, ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.



### గిరిజన ప్రాంతాలకు అభివృద్ధి బాట

దశాబ్దాలుగా రహదారులు లేని గిరిజన గ్రామాలకు అభివృద్ధిని చేరవేయాలనే లక్ష్యంతో "అడవి తల్లి బాట" కార్యక్రమాన్ని ప్రారంభిం చడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. పీఎం--జన్‌మన్ ఉపాధి హామీ నిధులను సమన్వయం చేస్తూ గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా అభివృద్ధిని చివరి గ్రామానికి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది.

### గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దిశ

గ్రామీణాభివృద్ధి అనేది కేవలం పనులు చేయడం కాదు... గ్రామాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలను, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దిశను చూపిస్తున్నారు. ఉపాధి నుంచి తాగునీటి వరకు... పశుసంపద నుంచి రహదారుల వరకు... పరిశుభ్రత నుంచి నీటి భద్రత వరకు... ప్రతి రంగంలో కనిపిస్తున్న మార్పు ఒక విషయం స్పష్టం చేస్తోంది. రెండేళ్లలో గ్రామీణాభివృద్ధి శాఖ సాధించిన ప్రగతి కేవలం గణాంకాల విజయమే కాదు... గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన అభివృద్ధి పునరుజ్జీవనం.





శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



## సీఎం చంద్రబాబుతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు భేటీ

●పార్లమెంట్ అభివృద్ధి, ఎచ్చెర్ల సాగునీటి సమస్యలపై ప్రత్యేకంగా చర్చ



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పార్లమెంటుసభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం ఏపీ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి విజయనగరం పార్లమెంట్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గానికి ప్రధాన సమస్యగా ఉన్న సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. తోటపల్లి, మడ్డువలస ప్రాజెక్టుల నుంచి చివరి ఆయకట్టు వరకు సాగునీరు సక్రమంగా అందేలా అవసరమైన మరమ్మతులు చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, భారత ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరీ నాయకత్వాన్ని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న తీరును ప్రశంసించిన విషయాన్ని సీఎంతో పంచుకున్నారు. విజయనగరంలో ఇటీవల మంత్రి నారా లోకేష్ పర్యటన, క్యాడర్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించబడిన తీరును కూడా ముఖ్యమంత్రికి వివరించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు స్త్రీ శక్తి, దీపం, తల్లికి వందనం, సామాజిక పింఛన్లు వంటి పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, రైతులు అన్నదాత సుఖీభవతో పాటు ఎరువులు, విత్తనాల లభ్యత, ఆధునిక వ్యవసాయ పరికరాలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. అదేవిధంగా అర్హులైన వారికి కొత్త పింఛన్లు, పేదలకు కొత్త ఇళ్ల మంజూరు చేయాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## 22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి బీఆర్ నగర్ లే అవుట్ తొలగింపు చేపట్టాలి

● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కూన రవికుమార్




ఆముదాలవలస (చైతన్యరథం): 22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి ఆముదాలవలస మున్సిపాలిటీలోని బీఆర్ నగర్ లేఅవుట్ తొలగింపు చేపట్టాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బీఆర్ నగర్ లేఅవుట్ 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో అక్కడి ప్రజలు తమ సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతులు పొందలేకపోవడంతోపాటు, తమ అవసరాలకు స్థలాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అప్పట్లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చామని ఆయన తెలిపారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ నగర్ సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఏడాది వ్యవధిలోనే బీఆర్ నగర్ లేఅవుట్ను 22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించడంలో కీలక భూమిక పోషించి, ప్రజలకు తమ భూములపై హక్కును కల్పించామని పేర్కొన్నారు. బుధవారం బీఆర్ నగర్ లేఅవుట్లో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పించాలని బీఆర్ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా బీఆర్ నగర్ వాసుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని శివకేశవ ఆలయ నిర్మాణం కోసం 10 సెంట్ల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు. అన్ని సమస్యలను త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.

## 50 కేజీల గంజాయి స్వాధీనం ... నలుగురు నిందితుల అరెస్ట్

ముంచింగిపుట్టు (చైతన్యరథం): జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు పాడేరు డీఎస్పీ రాజ నరసింహారెడ్డి పర్యవేక్షణలో జి.మాడుగుల సీఐ ఎస్.లక్ష్మణరావు సమక్షంలో ముంచింగిపుట్టు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ముంచింగిపుట్టు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది, డీటీ కొర్రా ధొన్ను సమక్షంలో జోలాపుట్టు పంచాయతీ లబ్బురు జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ.25 లక్షలు విలువ చేసే 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. బుధవారం ఉదయం లక్ష్మీపురం నుంచి వస్తున్న ఓ కారులోని నలుగురు పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. పోలీసులు వారిని పట్టుకుని విచారించగా.. గంజాయి విషయం బయటపడింది. వారిని అదుపులోకి తీసుకుని 5 మొబైల్ ఫోన్లతోపాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు డుంబ్రిగూడ మండలానికి చెందిన పాపారావు, నాగేశ్వరరావు, ఒడిశా రాష్ట్రానికి చెందిన బిషూ, దాము గుర్తించారు.

# అసత్య ఆరోపణలపై ఆత్మగౌరవ గర్జన...

## పారదర్శక మెగా డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాన్ని ఖండిద్దాం



విశాఖపట్నం (చైతన్యరథం): 2025 మెగా డీఎస్సీ ద్వారా పారదర్శకంగా నిర్వహించబడిన ఉపాధ్యాయ నియామకాలపై వస్తున్న అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలు, ఎంపికైన ఉపాధ్యాయులపై అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ 2025 మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ పోరాట సమితి ఆధ్వర్యంలో "అసత్య ఆరోపణలపై ఆత్మగౌరవ గర్జన" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా బాధ్యులు గంగాభవాని, సహనాజ్, టి. కోటి తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం విశాఖపట్నంలో విక్టరీ ఎట్ సీ నుంచి ఆర్కే బీచ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను బుధవారం జిల్లా కేంద్ర పౌర గ్రంథాలయంలో MAPS సభ్యులు ఆవిష్కరించారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల ప్రతిభను, అర్హతను, ఏళ్ల తరబడి వారు చేసిన అక్షర శ్రమను కించపరిచే విధంగా జరుగుతున్న ప్రచారాలు తీవ్రంగా బాధిస్తున్నాయని పోరాట ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రతిభతో, తమ కష్టంతో, పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ప్రతి ఉపాధ్యాయుడు ఈ ర్యాలీలో పాల్గొని తమ ఐక్యతను, ఆత్మగౌరవాన్ని చాటాలని వారు పిలుపునిచ్చారు. ఎంపికైన ఉపాధ్యాయులకు మద్దతుగా ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొనాలని MAPS తరపున ఆహ్వానం పలికారు.

## మదర్ థెరిస్సా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి : మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి కోరారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా విజయనగరంలో ఆయన కార్యాలయంలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్కతా వంటి మహానగరంలో కష్టంలో ఉన్న అనేకమంది అభాగ్యులకు సేవ చేసిన మాతృమూర్తి మదర్ థెరిస్సా అన్నారు. కొల్కతాలో మిషన్ ఆఫ్ ఛారిటీని స్థాపించి నిస్సహాయులు, అనాథలతోపాటు, కుష్టు రోగులకు సైతం సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నిస్వార్థంగా చేసిన సేవలకు భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ, భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి వంటి ఎన్నో అవార్డులు పొందారని తెలిపారు.

## ఐక్య అజెండాతో...గెలుపు జెండా ఎగరేస్తాం : గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబ సభ్యులంతా ఐక్య అజెండాతో భవిష్యత్తులో రాబోయే రాబోయే ఎన్నికల్లో గెలుపు జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ధీమా వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కుట్రతో తామంతా వైఫల్యాన్ని చవిచూసామని ఈసారి అంతా ఐక్యంగా భవిష్యత్తు ఎన్నికలను ఎదుర్కోబోతున్నామని ఆమె తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులు శాతం విజయం సాధించేలా ఐక్య అజెండాతో వెళ్తున్నామని ప్రకటించారు. పాడేరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న అన్ని స్థాయిల్లో నాయకులు హాజరవ్వడం ప్రత్యేకత. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఈశ్వరి మాట్లాడుతూ... కోటి మంది సభ్యులుగా ఉన్న తెలుగుదేశం పార్టీలో మనం కూడా సభ్యులుగా ఉండడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రజలకు సేవ చేయడం కోసం చంద్రబాబునాయుడు 76 ఏళ్ల వయసులో 365 రోజులు రోజుల్లో 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు. మనకు అధికారమున్న సరే దాన్ని అనుభవించే అవకాశం లేదని అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో విషయం సాధించి అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ పెట్టిన ఇబ్బందులు భరిస్తూ వచ్చామని ఇప్పుడు అధికారం ఉన్నా సరే ఆ ఫలాలను పొందే అవకాశం లేకుండా పోయిందని స్థానిక ఎన్నికల్లో ఆ పరిస్థితిని పునరావృతం కాకుండా చూడాలన్నారు. పదేళ్లపాటు ప్రజల కోసం పోరాటం చేసిన వారికి సేవ చేయాలంటే అధికారం ఒకటే ఆధారమని అది దక్కితేనే మన అనుకున్న లక్ష్యాలను అనుకున్న సేవా కార్యక్రమాలను చేసే భాగ్యం లభిస్తుందన్నారు. మన అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని గత పాలకులు అరెస్టు చేసినప్పుడు మనం పడ్డ ఇబ్బందులను గుర్తు చేసుకోవాలన్నారు. ఇదే ఐక్యతతో ముందుకెళ్తే స్థానిక ఎన్నికల్లో శతశాతం విజయం మనదే అని ఆమె ఘంటాపథంగా చెప్పారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న "సూపర్ సిక్స్" పథకాల గురించి ప్రజలకు వివరించి, వాటి ద్వారా అర్హులైన కుటుంబాలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ప్రజలే మన బలం.. ప్రజల సమస్యలే మన సమస్యలు. ప్రతి కుటుంబానికి అండగా నిలిచి, నరసరావుపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం" అని చదలవాడ అరవింద బాబు అన్నారు.

# గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ లభ్యం

●అల్లవరం మండలం ఓడలరేవు నుంచి వేటకు వెళ్లిన మత్స్యకారులు

●ఈ నెల 17 నుంచి సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టిన ప్రభుత్వం

●10 రోజులపాటు సముద్రంలో గాలించిన కోస్ట్‌గార్డ్, నేవీ, మెరైన్ సిబ్బంది... కోల్‌కతా తీరంలో సురక్షితం



సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారుల కథ సుఖాంతమైంది. కోల్‌కతా తీరంలో వారు సురక్షితంగా ఉన్నారని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. అల్లవరం మండలం ఓడలరేవుకు చెందిన ఏడుగురు మత్స్యకారులు ఈనెల 3వ తేదీన సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యారు. దీంతో ఈనెల 17 నుంచి 10 రోజుల పాటు నేవీ, కోస్ట్‌గార్డ్, మెరైన్ సిబ్బంది విస్తృతంగా గాలింపు చేపట్టారు. ఓడలరేవు జెట్టీ నుంచి వెళ్లిన బోటులో గేర్ బాక్స్ దెబ్బతినడంతో 20 రోజులకు పైగా సముద్రంలో ఉన్నారు. మరో బోటు కనిపించడంతో వారి ఫోన్ నుంచి మత్స్యకారులు సమాచారం ఇచ్చారు. సముద్రంలో నుంచి బెంగాల్ తీరంలోని జిగా ప్రాంతానికి మత్స్యకారుల బోటు చేరుకుంది. మత్స్యకారులను త్వరలోనే వారి ప్రాంతాలకు తీసుకు వస్తామని మత్స్యశాఖ జేడీ కరుణాకర్ తెలిపారు. దాదాపు 23 రోజుల తర్వాత మత్స్యకారులు సురక్షితమని సమాచారం రావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారులను స్వగ్రామాలకు తీసుకొస్తున్నట్లు మత్స్యశాఖ సహాయ సంచాలకుడు రమణారావు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిని అమలాపురం ఎంపీ హరీశ్, ఎమ్మెల్యే ఆనందరావు పర్యవేక్షిస్తున్నారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. ఈ నెల 17 నుంచి సముద్రంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టింది. నేవీ, కోస్ట్ గార్డ్, మెరైన్ సిబ్బంది 10 రోజుల పాటు గాలించారు. ఎట్టకేలకు వారంతా బెంగాల్ తీరంలో క్షేమంగా ఉన్నారని శుభవార్త వచ్చింది.

**మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యం:** కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో సురక్షితంగా ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 3న ఓడలరేవు నుంచి సముద్ర వేటకు వెళ్లిన మత్స్యకారులు, బోటులో సాంకేతిక సమస్య తలెత్తడంతో బెంగాల్ తీరానికి చేరుకున్నారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో మాట్లాడి మత్స్యకారులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారని తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ కోసం సమన్వయంతో పని చేసిన జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, జేడీ, ఎఫ్‌డీవో అధికారులను మంత్రి అభినందించారు. మత్స్యకారులను స్వస్థలాలకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని, అవసరమైతే అధికారులను పశ్చిమ బెంగాకు పంపాలని ఆదేశించారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఆటోనగర్ అభివృద్ధికి ఐలా కీలక పాత్ర పోషించాలి : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్దా వెంకన్న నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వినోద్ కోగంటి సత్యం రమేష్ చైర్మన్ అన్ని శివ నాగేశ్వరరావు వైస్ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ.. ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సుమారు లక్ష మంది కార్మికులు నివసించే ఆటోనగర్ ప్రాంతంలో ఐలా ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. గత ఐలా కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఐలా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నిరంతరం పోరాటం చేశామని చెప్పారు. ఐలా ఎన్నికలు నిర్వహించాలంటే కలెక్షన్లు 60 శాతానికి పైగా ఉండాలని అధికారులు సూచించడంతో, అందరూ సమష్టిగా కృషి చేసి 60 శాతానికి పైగా కలెక్షన్లు సాధించి ఎన్నికలు నిర్వహించుకున్నారని తెలిపారు. శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎంపీ చిన్ని అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా శివనాగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీగా కలామ్ ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విజయవాడకు ఆటోనగర్ జీవనాడి వంటిదని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ఆటోనగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు తదితర సమస్యలు ఏవైనా ఉంటే ఐలా నాయకత్వం వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రూ.3.26కోట్ల రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గన్నవరం (చైతన్యరథం): నందివాడ మండలంలో రహదారి సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం సాయంత్రం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాస్కి నిధులు రూ.3.26కోట్లతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా తమ్మిరెశ గ్రామంలో రూ.2.62 కోట్ల సాస్కి నిధులతో నిర్మించనున్న వెన్నెనపూడి రోడ్డుకు,రూ.8 లక్షలతో స్కూల్ రోడ్డుకు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో రూ.56 లక్షలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దశాబ్దాలుగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు పరిష్కారం చూపుతూ పనులు ప్రారంభించడంపై గ్రామస్తులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# స్థానిక సంస్థల్లో కూటమికి మద్దతు ఇవ్వండి

●శ్రీనగర్‌లో రూ.8:50 కోట్లతో డ్రెయిన్లు, రోడ్లు, పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన

●గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్ల కాలంలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, స్థానిక సంస్థల్లో కూటమిని బలపరిస్తే మరింత ప్రగతి సాధించే అవకాశం ఉంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో 8:30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తొలుత డొంక రోడ్డు నుంచి శ్రీనగర్ ఏడో లైన్ వరకు బైకులు, కార్లతో కూటమి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీనగర్‌లో రూ.7 కోట్లు, వసంతరాయపురంలో రూ.1.50 కోట్లతో సిసి రోడ్లు డ్రెన్లు పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో కార్పొరేషన్ నిధులను దోచుకుతింటే.. తమ ప్రభుత్వంలో ప్రతి రూపాయిని ప్రజలకు జవాబుదారీగా పని చేస్తున్నామని తెలిపారు. కేవలం రెండేళ్లలోనే అద్భుతమైన ప్రగతి సాధించామని, స్థానిక సంస్థల్లో పూర్తిస్థాయి మెజారిటీ అందిస్తే రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మేలు చేసే అవకాశం కలుగుతుందని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కూటమి ప్రభుత్వానికి మద్దతు అందించాలని కోరారు. కార్పొరేషన్ లో కూటమికి తగినంత బలం చేకూరిస్తే గుంటూరు నగరానికి మహర్దశ వస్తుందన్నారు.. ఇప్పటికే అంతర్గత రోడ్లు, డ్రైన్, వాటర్ పైపులైన్లు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. నగరంలోని మురుగునీరు బయటకు పోయేందుకు డ్రెన్ల నిర్మాణం చేపట్టామన్నారు. 28 కిలోమీటర్ల మేర నూతన రోడ్లు నిర్మించామని తెలిపారు. నందివెలుగు రోడ్డు, కాకాని రోడ్డు, ఏటుకూరు రోడ్డు, సిఆర్ నగర్ వంటి ప్రాంతాల్లో డ్రెయిన్లు అనుసంధానం చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో రూ.200 కోట్ల నిధులు నగరాభివృద్ధికి రానున్నాయని, దీంతో గుంటూరు రూపురేఖలు మార్చబోతున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.

# మట్టి గణపతే మహా గణపతి : మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ



మచిలీపట్నం (చైతన్యరథం): సముద్ర తీరంలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల వినాయకుని మట్టి విగ్రహానికి మట్టి సేకరణ కార్యక్రమం ఎంతో విశిష్టమైందని మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్ వ్యాఖ్యానించారు. వినాయక ఉత్సవాలలో భాగంగా మచిలీపట్నం సముద్రతీరంలోమంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మట్టి విగ్రహ ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా మట్టిసేకరణలో భాగంగా బుధవారం ఉయ్యూరులో మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్ మట్టిని అందజేసినారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ మరియు మన సంప్రదాయాల పరిరక్షణ అనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల మట్టి వినాయకుని విగ్రహానికి ఉయ్యూరు ప్రజలందరి తరపున మట్టిని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ విగ్రహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా అమరావతి మట్టిని అందజేయనున్నారని మంత్రి నారా లోకేష్ ఇంటి నుండి పవిత్ర మట్టిని అందజేశారని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయనరంగులతో తయారయ్యే విగ్రహాలు బదులుగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను తయారు చేసి పూజించడం మన సంస్కృతి, సాంప్రదాయం మాత్రమే కాదు పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యత అని అన్నారు, ముఖ్యంగా యువత ఈ పవిత్ర కార్యక్రమంలో ముందుండి భాగస్వాములు తాగడం ఎంతో ఆనందకరమైన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలో లొంగిపోయిన మావోలు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఏజెన్సీలో ముగ్గురు మావోయిస్టులు లొంగిపోయారు. చింతూరు పోలీస్ స్టేషన్లో రంపచోడవరం ఓఎస్డీ పంకజ్కుమార్ మీనా ఎదుట వారు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీ క్రమంగా బలహీనపడుతోందన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నట్లు చెప్పారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా పర్సనల్ గార్డా పనిచేసిన ముచ్చకి మంగి, కడితి లక్ష్మయ్య, కడితి వెంకి ఉన్నారు. ఛత్తీస్గఢ్ జరిగిన పలు ఎన్కౌంటర్లు, మావోయిస్టుల కార్యకలాపాల్లో వీరి పాత్ర ఉందన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరపున సాయంతోపాటు పునరావాసం, సంక్షేమ పథకాలు, అన్ని సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుకి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంలా ముఖ్యమంత్రి సహాయనిధి

● ఒకే రోజు రూ.53.90 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) పేదలకు భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి 42 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.53,90,468 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్స పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పలువురు ప్రజలు తమ కార్యాలయాన్ని ఆశ్రయిస్తుంటారని, వారికి ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సులు చేసి లక్షలాది రూపాయల సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.8,63,48,081 ద్వారా ఆర్థిక సహాయం అందించగలిగామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్లా మాధవి స్పష్టం చేశారు.

# దావాజీగూడెం రహదారి పూర్తి చేయాలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం-పుట్టగుంట ప్రధాన రహదారి నిర్మాణాన్ని మరో మూడు వారాల్లో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. దావాజీగూడెం రహదారి పనుల పురోగతిపై గన్నవరం కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లను అత్యవసరంగా పక్కకు మార్చాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తారు ధరలు భారీగా పెరగడంతో రహదారి అంచనా వ్యయం పెరిగిందని, సవరించిన అంచనాలకు పరిపాలనా ఆమోదం పొందే ప్రక్రియ కారణంగానే పనులు ఆలస్యమైనట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అయితే ఆ కారణాలు ఇకపై పనులకు అడ్డంకి కాకూడదని, మూడు వారాల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని యార్లగడ్డ ఆదేశించారు.

# పార్టీ ప్రతిష్టను మరింత పెంచేందుకు సమిష్టిగా పనిచేయాలి

● నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలి : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ జిల్లా పార్టీ సమావేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించగా, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నబోయిన చిట్టిబాబు నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరబోతు రమణ, చలసాని రమణ, మాజీ కార్పొరేటర్ ముమ్మినేని ప్రసాద్, రమేష్ రెడ్డి జిల్లా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ప్రతి నెల నిర్వహించే జిల్లా పార్టీ సమావేశాలు పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజ సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ఎంతో కీలకమైనవని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువగా ఉండి వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు జిల్లా పార్టీ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీ శివనాథ్ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో, ఐక్యంగా పనిచేయాలని ఎంపీ శివనాథ్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. పార్టీ విజయానికి కార్యకర్తలే ప్రధాన బలమని, వారి కృషి, అంకితభావం పార్టీకి ఎప్పటికీ వెన్నెముకగా నిలుస్తాయని పేర్కొన్నారు. విజయవాడ జిల్లాలో పార్టీకి అద్భుతమైన నాయకత్వంతో పాటు సమర్థవంతమైన కార్యవర్గం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెంచుకుని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

# వెలిగొండ ప్రాజెక్టు చంద్రబాబు కష్టానికి ప్రతిఫలం : మాజీమంత్రి దేవినేని ఉమా

● పదవులు శాశ్వతం కాదు, ప్రజలకు చేసిన అభివృద్ధి మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతుంది



విజయవాడ (చైతన్యరథం): మూడు దశాబ్దాలుగా చంద్రబాబు చేసిన కృషి, పట్టుదలకు ప్రతిఫలమే వెలిగొండ ప్రాజెక్టు అని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన అభివృద్ధి మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి బాధ్యతను మరిచి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం దుర్మార్గమని విమర్శించారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలను ప్రజలు మరిచిపోలేదని, ఆ పాలనపై ప్రచురించిన పుస్తకాలను ఒక్కసారి చదివి కోవాలని హితవు పలికారు. 48 ఏళ్ల రాజకీయ అనుభవంతో చంద్రబాబు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలుస్తుంటే.. జగన్ చేస్తున్న పిల్లచేష్టలను ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పులివెందులకు నీళ్లు ఎవరు ఇచ్చారు.. ఎలా వచ్చాయో అక్కడి రైతులను, ప్రజలను అడిగితే వాస్తవాలు చెబుతారని దేవినేని ఉమా అన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల నుంచి చుక్క నీరు రాకపోయినా కృష్ణా డెల్టాను కాపాడుకున్నామంటే అది చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమన్నారు. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజీకి వచ్చిన 30 టీఎంసీల నీటిని చూసైనా జగన్‌లో మార్పు వస్తుందని భావిస్తే.. ఒక్క మంచి మాట కూడా మాట్లాడలేకపోయారని విమర్శించారు.

**జగన్‌కు పంచభూతాలపై ఏమాత్రం గౌరవం లేదు**

వెలిగొండ, తోటపల్లి సహా రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో పాటు వాటిని పూర్తి చేసిన ఘనత చంద్రబాబుదేనని దేవినేని ఉమా పేర్కొన్నారు. నేడు నిర్వాసితుల గురించి మాట్లాడుతున్న జగన్.. నాడు ప్రాజెక్టును జాతికి ఎలా అంకితం చేశారో గుర్తు చేసుకోవాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం ఐదేళ్లపాటు నాశనం చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే లక్షలాది ఎకరాలు ఇప్పటికే సస్యశ్యామలమయ్యేవని అన్నారు. తీవ్ర కరువు పరిస్థితుల్లోనూ సమన్వయంతో కూటమి ప్రభుత్వం అన్ని ప్రాంతాలను కాపాడుతుంటే.. అసలు నీళ్లే రావంటూ జగన్ శాపనార్థాలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్‌కు నీళ్లపై శ్రద్ధ లేదని, పంచభూతాలపై గౌరవం లేదని దేవినేని ఉమా విమర్శించారు. ఐదేళ్ల అరాచక పాలనను మరిచిపోయి ఇప్పుడు ఏకగ్రీవాల గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.

# సెప్టెంబర్ 5న 1008 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగిస్తాం

● ఇళ్లు అవసరమై... విధిగా నివాసముండే వారికే రిజిస్ట్రేషన్లు పూర్తిచేస్తాం : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): రెండోదశలో నిర్మిస్తున్న1008 టిడ్కో గృహాలను సెప్టెంబర్ 5న లబ్ధిదారులకు అప్పగిస్తామని, గత టీడీపీ ప్రభుత్వంలో అర్హులకు ఇళ్లు మంజూరైతే.. గత పాలకుల కక్షసాధింపు చర్యలతో వాటి నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందని, దాంతో డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు 8 ఏళ్లుగా నరక యాతన అనుభవిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పబలంతో ఎట్టకేలకు వారి సొంతింటి కల సాకారం కాబోతోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణ శివార్లలోని టిడ్కో గృహ సముదాయంలో జరుగుతున్న రెండోదశ ఇళ్ల నిర్మాణపనుల్ని అధికారులు, నిర్మాణపనులు దక్కించుకున్న గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. మొదటి దశ ఇళ్ల అప్పగింతలో తలెత్తిన సమస్యలు.. రెండోదశలో పునరావృతం కానివ్వం.. రెండో దశ ఇళ్ల అప్పగింతలో మొదటిదశలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామన్న ప్రత్తిపాటి.. త్వరలో ఇళ్లు పొందే లబ్ధిదారులు నివాసముంటున్నట్టు రుజువు చేసుకున్నాకే మిగిలిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడతామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎవరికి కచ్చితంగా ఇళ్లు అవసరమో గుర్తించి నిర్ధారణ చేసుకున్నాక 6 నెలలనుంచి ఏడాది లోపు రిజిస్ట్రేషన్లు పూర్తిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తొలిదశలో నిర్మించిన 4,510 ఇళ్లల్లో ఇప్పటికీ 1700 ఇళ్లు ఖాళీగానే ఉన్నాయని, దానివల్లే రెండో దశ ఇళ్ల కేటాయింపు మార్గదర్శకాలు, నిబంధనల్ని కఠినతరం చేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. నివాసం లేని ఇళ్లు దెబ్బతింటాయని, దాంతో ప్రభుత్వానికి, లబ్ధిదారులకు ఇద్దరికీ నష్టమేనని ఆయన అభిప్రాయపడ్డారు. టిడ్కో రుణాల మంజూరులో బ్యాంకులు పారదర్శకంగా వ్యవహరించాలి. రెండోదశలో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లల్లో నివాసముండే వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు జోరుగా సాగుతున్నాయన్నారు.

# జోన్-4

(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)

చైతన్యరథం




## పకడ్బందీగా వెలుగొండ ప్రారంభోత్సవ ఏర్పాట్లు

### పరిశీలించిన టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు

వెలుగొండ (చైతన్యరథం): పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా దోర్నాల మండలం గంటవాని పల్లి గ్రామం వద్ద ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ రఘు, వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు దోర్నాల మండల నాయకులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బాబు పిలుపునిచ్చారు.

### త్రిపురసుందరి ఆలయంలో ప్రత్యేక పూజలు

దోర్నాల (చైతన్యరథం): ఈ నెల 31వ తేదీన దోర్నాల మండలం గంటవానిపల్లి దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతంగా జరగాలని కోరుతూ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరుమీద దోర్నాలలోని నిదానంపాటి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యం

### రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు

మదనపల్లె (చైతన్యరథం): దేవత నగర్‌లోని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెలవారీ క్యాడర్ సమావేశం జరిగింది. రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా "కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేసి స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయానికి కృషి చేయాలి" అని సుగవాసి ప్రసాద్ బాబు గారు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో రాజంపేట నియోజకవర్గం ఇంచార్జి శ్రీ జగన్ మోహన్ రాజు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, పార్లమెంట్ కమిటీ సభ్యులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మిలాదున్నబీ శాంతి ర్యాలీ

### పాల్గొన్న అబ్దుల్ అజీజ్

నెల్లూరు (చైతన్యరథం): పవిత్ర మిలాదున్నబీ సందర్భంగా నిర్వహించిన శాంతి ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, సహనం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో మత సామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వేడుకలు కేవలం ఒక మతపరమైన కార్యక్రమంగా కాకుండా, సమాజంలో శాంతి, ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పే సందర్భంగా నిలవాలని అబ్దుల్ అజీజ్ ఆకాంక్షించారు. శాంతి ర్యాలీలో మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.





### వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా

## 1000 బైకులతో భారీ ర్యాలీ

మార్కాపురం (చైతన్యరథం): ఈనెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా కృతజ్ఞతగా బుధవారం మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి కూటమి నేతల ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో 1000 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు,రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని అల్లూరు పోలేరమ్మ గుడి వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ బైక్ ర్యాలీ తర్లుపాడు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, కోర్ట్ సెంటర్, కంభం బస్టాండ్, దోర్నాల బస్టాండ్, సప్తగిరి సెంటర్, తూర్పు వీధి మీదుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల వెలుగొండ ప్రాజెక్టు 1996వ సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడు గారు శంకుస్థాపన చేశారని అనంతరం పలు ఇబ్బందులను దాటుకొని ఈ నెల 31వ తేదీన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరుపుకోవడం ఈ ప్రాంత ప్రజలకు పట్టరాని సంతోషంతో ఉన్నారని అన్నారు. వైసీపీ నాయకులు నిర్వాసితులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని కానీ ఇప్పటికే 768 కోట్ల రూపాయలు నిర్వాసితులకు పరిహారంగా చెల్లింపు జరిగిందని తెలిపారు. ప్రతి నిర్వాసితునికి న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరు ఎటువంటి అపోహలకు లోను కావద్దని ముంపు గ్రామాల ప్రజలు త్యాగధనులని వారి వలన నాలుగు లక్షల 60 వేల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మందికి త్రాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు. ఈనెల 31వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల చేసి జల హారతి కార్యక్రమంలో పాల్గొంటారని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి గారు, మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు, కూటమి నాయకులు కార్యకర్తలు వారి సంఖ్యలో పాల్గొన్నారు.



# పాణ్యంలో ఇంటింటికీ టీడీపీ ప్రచారం

## పాల్గొన్నపాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి

నంద్యాల (చైతన్యరథం): పాణ్యం మండలంలోని అహల్యాపురం, అనుపూరు, కొత్తూరు గ్రామాల్లో '2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





### అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో రాణించిన

# అన్నాచెల్లెళ్లకు ఎమ్మెల్యే పరిటాల అభినందన

రాప్తాడు (చైతన్యరథం): అంతర్జాతీయ టైక్వాండో పోటీలకు ఎంపికైన అన్నా చెల్లెళ్లు మగ్బూల్ బాషా, హజరాబీలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం మండలం తపోవనం సమీపంలో ఉన్న స్వర్ణగ్రామం వద్ద శిక్షణ పొందిన వీరు తొలిసారిగా జులైలో బెంగళూరులో జరిగిన దక్షిణ భారత స్థాయి తైక్వాండో పోటీల్లో పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ ప్రతిభ ఆధారంగా హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుంచి 23 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో ఇద్దరు చిన్నారులు అద్భుతమైన ప్రతిభతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శిక్షకుడు మహబూబ్ బాషా ఈ ఇద్దరు చిన్నారులతో కలసి అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిశారు. చిన్నారుల ప్రతిభ తెలుసుకొని ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆ చిన్నారులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. శిక్షకుడిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

### ఆత్మకూరు ఎస్ఐ మర్యాదపూర్వక భేటీ

ఆత్మకూరు నూతన ఎస్ఐగా నియమితులైన లక్ష్మణరావు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆత్మకూరులో పరిస్థితుల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పని చేయాలని సూచించారు. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.



# రహదారి పనులు ప్రారంభం



## పాల్గొన్న మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలోని గోరంట్ల మండలం నుంచి హిందూపురం వరకు సుమారు 30 కిలోమీటర్ల మేర రూ.500 కోట్ల వ్యయంతో చేపడుతున్న జాతీయ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోకి భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి సవిత దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి సవిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో పూర్తయిన రహదారి పనులను మంత్రి సవిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. జాతీయ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే గోరంట్ల, హిందూపురం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చురుగ్గా పైపులైను పనులు

పెనుకొండ (చైతన్యరథం): గోరంట్ల పట్టణ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా జరుగుతున్న పైపులైన్ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రజల అవసరాలే ప్రాధాన్యం.. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం మని మంత్రి సవిత తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రలు

## తిప్పికొడతామన్న నరసింహ యాదవ్

తిరుపతి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని టీడీపీ నేత నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం, శాసనసభ ఆమోదం, గవర్నర్ నోటిఫికేషన్ వరకు ప్రక్రియ పూర్తి చేసిందని తెలిపారు. అయితే 34 శాతం రిజర్వేషన్లు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో ప్రభుత్వం తన వాదనలు బలంగా వినిపిస్తోందన్నారు. ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా పలు రాష్ట్రాల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించిన ఎన్నికలు జరిగిన విషయాన్ని కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాష్ట్రంలో బీసీల జనాభా 52.75 శాతం ఉన్న నేపథ్యంలో 34 శాతం రిజర్వేషన్లు కూడా తక్కువేనని నరసింహ యాదవ్ పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించారని, దీంతో 16,800కు పైగా బీసీ రాజకీయ పదవులకు నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాల వెనుక వైసీపీ, జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారనే అనుమానాలు బీసీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు టీడీపీ బీసీలకు అండగా నిలిచిన పార్టీ అని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ చివరి లేదా అక్టోబర్‌లో నిర్వహించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత వైసీపీ పాలనలో స్థానిక ఎన్నికల్లో దౌర్జన్యాలు, ఏకగ్రీవాలు, నామినేషన్ల అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. తిరుపతి టౌన్ బ్యాంక్, తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక, నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజాస్వామ్యం, ఎన్నికల గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వైసీపీ హయాంలో బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించిన నరసింహ యాదవ్.. స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఎన్నికలు సజావుగా జరుగుతాయని, ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఛార్లెట్‌లో క్రీడా సంబరం

## తానా, ఎన్ఏఎఫ్‌టీ సంయుక్త ఆధ్వర్యంలో త్రోబాల్, వాలీబాల్ టోర్నమెంట్లు

## ఉత్సాహంగా పాల్గొన్న 325 మంది క్రీడాకారులు, 25 మంది రిఫరీలు

**ఛార్లెట్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అప్పలాచియాన్ విభాగం ఆధ్వర్యంలో ఛార్లెట్‌లో పురుషుల వాలీబాల్ టోర్నమెంటు, మహిళల ఇంటర్నేషనల్ త్రోబాల్ టోర్నమెంటులను ఘనంగా నిర్వహించారు. 325 మంది క్రీడాకారులు, 25 మంది రిఫరీలు పాల్గొన్నారు. NAFT-TANA నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంటుకు కూడా మంచి స్పందన వచ్చింది. తానా, ఎన్ఏఎఫ్‌టీ కలిసి టోర్నమెంట్ నిర్వహించడం ఇది మూడోసారి. టోర్నమెంటులో పాల్గొన్న మహిళా టీమ్‌లు చూపిన ప్రతిభ, ఉత్సాహం, స్ఫూర్తి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ రెండు టోర్నమెంట్లకు వచ్చిన ఆదరణ, ఉత్సాహంపై నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. 50 మంది వలంటీర్లు టోర్నీల విజయానికి కృషి చేశారు. తానా జాతీయ నాయకులు హాజరు కావడంతో పాటు పోటీలు నిర్వహించిన 'తానా' అప్పలాచియాన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమం కోసం ఎన్నో గంటలు ప్లానింగ్, సమన్వయం, కష్టపడి పనిచేసిన నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, మాధురి ఏలూరి, రవి (నాని) వడ్లమూడిలను పలువురు







అభినందించారు. 'తానా' నేషనల్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శివ చావా ఈ వేడుకకు విచ్చేసి మరింత గౌరవం తీసుకువచ్చారు. ఈ క్రీడోత్సవం విజయవంతం కావడానికి విలువైన సహకారం అందించిన స్పాన్సర్లకు, వలంటీర్లకు తానా అప్పలాచియాన్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది.






# ఆల్ఫారెట్టాలో యోగాంజలి

## 'తానా-తామా' ఆధ్వర్యంలో 'ఉపస్తంభ' యోగా శిక్షణకు విశేష స్పందన




**ఆల్ఫారెట్టా:** కమ్యూనిటీ సేవలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (తామా) సంయుక్తంగా జార్జియాలోని ఆల్ఫారెట్టాలో ఉన్న కేటీ బాంక్వెట్స్‌లో 'ఉపస్తంభ' యోగాను ఘనంగా నిర్వహించాయి. ప్రముఖ యోగా శిక్షకుడు, సామాజిక కార్యకర్త కిరణ్ చుక్కపల్లి నేతృత్వం వహించిన కార్యక్రమంలో 50 మందికిపైగా సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లో రెండు గంటల సేపు సూర్య నమస్కారాలు, ఇతర సంప్రదాయ నమస్కారాలు, అన్ని వర్గాల వారికి ఉపయోగపడే వివిధ యోగాసనాలను కిరణ్ నేర్పించారు. ప్రత్యేకంగా ప్రాణాయామం, శ్వాసక్రియ పద్ధతులపై దృష్టి సారిస్తూ, వివిధ యోగా భంగిమలతో శ్వాసను ఎలా సమన్వయం చేసుకోవాలో సమగ్రంగా వివరించారు. తానా నాయకులైన శ్రీనివాస్ లావు (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), అంజయ్య చౌదరి లావు (పాస్ట్ ప్రెసిడెంట్), శేఖర్ కొల్లు (ఆర్ ఆర్), భరత్ మద్దినేని (బోర్డు డైరెక్టర్), మధుకర్ యార్లగడ్డ (ఫౌండేషన్ ట్రస్టీ, తామా చైర్మన్), సునీల్ దేవరపల్లి (సోషల్ వెల్ఫేర్ కో-ఆర్డినేటర్), సోహిణి అయినాల (వుమెన్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ సెక్రటరీ), తామా ప్రెసిడెంట్ సునీత పొట్నూరి సహకార మార్గదరకత్వం అందించారు. మాలతి నాగభైరవ, ఆర్తిక అన్నే, పూలని జస్తి, శ్రీనివాస్ ఉప్పు, చైతన్య కొర్రపాటి, రాజేష్ జంపాల, తిరు చిల్లపల్లి తామా ప్రెసిడెంట్ ఎలక్ట్, పార్వతి కొంపెల్ల, రాఘవ తాడవర్తి, యశ్వంత్ జొన్నలగడ్డ, హరికృష్ణ అద్దంకి, శ్రీనివాస్ రామనాథం, సురేష్ ధూళిపూడి తదితరులు కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు. ఈ ఈవెంట్ కోసం కేటీ బాంక్వెట్స్ వేదిక అందించిన కిషోర్ తాటికొండకు, కిరణ్ చుక్కపల్లికి, నాయకత్వ బృందాలకు, వలంటీర్లకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.





# ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలు

## అక్టోబరు 10న ఉత్తర అమెరికాలోని టెక్సాస్‌లో...




**టెక్సాస్:** విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఆంధ్ర విశ్వ కళా పరిషత్) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్తర అమెరికాలో ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

తేదీ, సమయం: అక్టోబరు 10వ తేదీ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

వేదిక: హిల్టన్ గార్డెన్ ఇన్, షుగర్ ల్యాండ్, టెక్సాస్ 77479 (గ్రేటర్ హ్యూస్టన్ ఏరియా).

ఈ చారిత్రక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ విచ్చేయనున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన తాజా సమాచారం, అప్‌డేట్స్ తెలుసుకోవడానికి ఆసక్తి గలవారు https://chat.whatsapp.com/Hx13zw7s5iOBBcaCfAJrPZ లింక్ ద్వారా వాట్సాప్ గ్రూప్‌లో చేరవచ్చు.

కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు గూగుల్ ఫారమ్ https://forms.gle/xCECs1BxxQ4EsdRh8 ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి.

అలూమ్ని (Alumni) ప్రత్యేక గుర్తింపు & నామినేషన్లు:

ఉత్తర అమెరికాలో నివసిస్తూ వృత్తిపరంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సమాజానికి, తమ మాతృ సంస్థ అయిన ఏయూ అభివృద్ధికి విశేష కృషి చేసిన పూర్వ విద్యార్థులను ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించనున్నారు. అర్హులైన అభ్యర్థుల నామినేషన్ల కోసం https://forms.gle/iSbcrKsfg8Sy3vwi9 గూగుల్ ఫారమ్ ఉపయోగించవచ్చు. నామినేషన్లు సమర్పించడానికి సెప్టెంబరు 15 చివరి తేదీ

స్పాన్సర్‌షిప్ వివరాలు: ఈ చారిత్రాత్మక వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు మీ వంతు ఆర్థిక సహకారం అందించవచ్చు. పన్ను మినహాయింపు ఉండే ఈ విరాళాలను vangurifoundation@gmail.com కు జెల్లె (Zelle) ద్వారా పంపవచ్చు (మెమోలో AU 100 అని రాయాలి)

మరిన్ని వివరాలకు వీరిని సంప్రదించాలి.

ఫణీంద్ర కొండపి: +1(434) 426-1939

సాయి రాచకొండ: +1 (281) 235-6641

రవీంద్రనాథ్ దుగ్గిరాల: +1 (210) 326-0806

ప్రసాద్ తాత: +1 (314) 482-3465



# మెరుపు వరదలతో నేపాల్ అతలాకుతలం

## అప్రమత్తమయిన బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలు

నేపాల్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల కారణంగా ఇప్పటి వరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారని, 400 మంది గల్లంతయ్యారని స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు.

నేపాల్‌లో భారీ వరదల నేపథ్యంలో బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. వరద నీరు రెండు రాష్ట్రాలకు వ్యాపించే అవకాశం ఉన్నందున నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాయి. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన బుధవారం అత్యవసర సమావేశం జరిగింది. జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. డ్యామ్‌లు, కరకట్టలపై 24 గంటల నిఘా పెట్టాలని, రాత్రివేళల్లోనూ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో లౌడ్‌స్పీకర్లతో హెచ్చరికలు జారీ చేయాలని, అత్యవసర పరిస్థితులకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి స్పష్టం చేశారు.

### అధికారులకు యోగీ కీలక ఆదేశాలు

నేపాల్ వరదల నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. . ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ముఖ్యమంత్రి యోగి బుధవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. గండక్, నారాయణి నదులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రభావంతో మహారాజ్‌గంజ్, కుషీనగర్ జిల్లాలలో వరదలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. స్థానిక యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

# వందేమాతరం.. రెండు చరణాలే పాడతాం!

## కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టీకరణ



తమ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతర గేయానికి సంబంధించి రెండు చరణాలనే ఆలపిస్తామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆరు చరణాల జాతీయ గేయం పాడటంపై కూడా సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకు తెలియకుండానే ఇది జరిగిపోయిందని అన్నారు. ఇకపై మాత్రం రెండు చరణాల జాతీయ గేయం ఉంటుందని స్పష్టం చేశారు. వందేమాతరం గేయానికి సంబంధించి రెండు చరణాలే పడాలన్న 1937 నాటి తీర్మానికి కట్టుబడి ఉండాలని గత వారం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ నిర్ణయించింది. జాతీయ గేయానికి సంబంధించి ఆరు చరణాలు పాడాలనే నిబంధనకు కేంద్రం చట్టరూపం ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది. 'ఈ దేశంలో భిన్న రకాలు వర్గాలు ఉన్నాయి. కాబట్టి అందరితో కలిసి ముందుకు నడవాలని మేము విశ్వసిస్తాము. మా సిద్ధాంతం అదే' అని ముఖ్యమంత్రి అన్నారు. అందరినీ గౌరవించాలని చెప్పారు. సూర్యచంద్రులు, గాలి, నీటికి ఏ మతమూ లేదని వ్యాఖ్యనంచారు. హిందూ వర్సెస్ హిందుత్వవాదంపై జరుగుతున్న చర్చ విషయంలో సీఎం శివకుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# నిరసనల్లో ఆస్తులు ధ్వంసం చేసే వారిపై ఉక్కుపాదం

## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి హెచ్చరిక



నిరసనలు, అల్లర్ల సమయంలో ప్రభుత్వ, పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పశ్చిమ బెంగాల్ సర్కార్ సిద్ధమైంది. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026'ను అమల్లోకి తెచ్చింది. ఇకపై ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే ఈ 'యాంటీ గూండా చట్టం'లోని భాగాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026' ప్రకారం.. నిరసనల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, జరిగిన నష్టానికి మూడు రెట్లు పరిహారంతో పాటు వడ్డీని కూడా వసూలు చేస్తారు. ఒకవేళ నిందితులు నష్టపరిహారాన్ని చెల్లించకపోతే.. వారి ఆస్తులను జప్తు చేసి (అటాచ్‌మెంట్) వేలం వేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. నష్టాన్ని అంచనా వేయడానికి.. అల్లరిమూకలు, నిరసనకారులు, వారిని ఉసిగొల్పిన వారి (ఇన్‌స్టిగేటర్స్) నుంచి డబ్బును రికవరీ చేయడానికి ఒక ప్రత్యేక 'స్టాట్యుటరీ క్లెయిమ్స్ కమిషన్' పనిచేస్తుంది. డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులకు పాల్పడితే చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయి. ఈ కొత్త నిబంధనలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి నబన్నాలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.



భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జనం ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టారు.

# యువతకు ప్రోత్సాహం.. నవశకానికి నాందీవాచకం!



జాతీయ క్రీడా దినోత్సవం-2026 సందర్భంగా 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్రీడలు, యువ నాయకత్వం, ఫిట్‌నెస్, దేశ నిర్మాణంపై యువతతో చర్చించనున్నారు. 'యువ సంవాద్'లోని కీలక అంశాలపై మాట్లాడనున్నారు. క్రీడా మౌలిక వసతులు, కోచింగ్, స్పోర్ట్స్ సైన్స్‌పై ప్రత్యేక చర్చ నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని రెండు కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు. యువ నాయకత్వం, స్వచ్ఛంద సేవలను ప్రోత్సహించడం వంటి వాటిపై మోదీ ప్రసంగం ఉండనుంది. భవిష్యత్తు నైపుణ్యాలు, పౌర బాధ్యతపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. యువత ఆకాంక్షలు జాతీయ క్రీడా విధానంలో భాగం కావాలని ప్రధాని పిలుపునివ్వనున్నారు. అలాగే 2026 ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రతిభావంతుల గుర్తింపు, శిక్షణలపై ఆయన చర్చ నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ 'నషా ముక్త్ యువ' ఉద్యమంపై యువతతో ప్రత్యేకంగా సంభాషించనున్నారు. క్రీడల ద్వారా మాదక ద్రవ్యాల వ్యసనాలను రూపుమాపడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా యువతతో ప్రముఖ భారత క్రీడాకారులు, పతక విజేతలు తమ అనుభవాలను పంచుకోనున్నారు. భవిష్యత్తు నిర్మాణానికి సూచనలు చేయనున్నారు.

# కర్ణాటకలో కలకలం

## భూతనాథ సరస్సులో ఆరు మృతదేహాలు లభ్యం

కర్ణాటకలోని భూతనాథ సరస్సులో బుధవారం ఉదయం ఆరు మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయా అని పోలీసులు గాలిస్తున్నారు. ప్రముఖ చారిత్రక పట్టణమైన బాదామిలో గుహాలయాలకు కింది భాగంలో భూతనాథ సరస్సులో స్థానికులు ఈ రోజు(బుధవారం) ఆరు మృతదేహాలను గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సరస్సులో ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమైన సరస్సు ప్రముఖ పర్యటక ప్రాంతం అయినందున దీనిని వీక్షించేందుకు వచ్చి ప్రమాదవశాత్తు సరస్సులో పడి చనిపోయారా?, ఏమైనా ఆత్మహత్యా కోణమా?, ఎగువ నుంచి ఏమైనా కొట్టుకొచ్చాయా?, వీరితోపాటు ఇంకెవరైనా ఉన్నారా?, వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారా? అనే దిశగా పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



అంతర్జాతీయం

చైతన్యరథం



# టిబెట్‌లో భూకంపం వల్లే నేపాల్లో జలవిలయం

## ఆదేశ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ వెల్లడి

టిబెట్‌లో సంభవించిన భూకంపం తమ దేశంలో వరదలకు కారణమై ఉండవచ్చని నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు. టిబెట్‌లో కొండచరియలు విరిగి పడి తమ దేశంలోని భోటేకోశీ నదిలో వరదలకు దారి తీశాయని ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు మంత్రి ఖనాల్ వివరించారు. టిబెట్‌లో నేడు ఉదయం 8.37 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు ఏం జరిగిందనే దానిపై నిపుణులు పరిశీలిస్తున్నారు. మరోవైపు, వరదలు ముంచెత్తిన రసువా జిల్లాకు అనుకుని ఉన్న గ్యిరోంగ్ పోర్టు ప్రాంతంపై (టిబెట్) భారీ వరద విరుచుకు పడ్డ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. నేపాల్, చైనా సరిహద్దుకు సమీపంలో మంచుచరియలు, కొండచరియలు విరిగిపడినట్టు శాటిలైట్ ఇమేజీల్లో కనిపించిందని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది అంతకుముందే, లేండే నదికి అడ్డంగా మంచుచరియలు పేరుకోవడంతో అక్కడ భారీగా నీరు నిలిచిపోయిందని ఖఠ్మాండూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు తెలిపారు. ఆ తరువాత అకస్మాత్తుగా మంచుచరియలు, కొండచరియలు పడిపోవడంతో ఎగువన ఉన్న లేండే నది నీరు భోటే కోశీ నదిలోకి పోటెత్తి ఆకస్మిక వరదలకు దారి తీసిందని చెప్పారు. ఆ సమయంలోనే టిబెట్‌లో భూకంపం సంభవించిందని వివరించారు. ఈ నేపథ్యంలో పూర్తి ఘటనా క్రమం ఎంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. నేపాల్‌లో ప్రవహించే భోటే కోశీ నదికి లేండే ఓ ఉపనది. ఈ నది టిబెట్‌లో మొదలవుతుంది. సరిహద్దును దాటి నేపాల్‌లోకి ప్రవేశించాక భోటే కోశీ నదిలో కలుస్తుంది.

అనంతరం భోటే కోశీ నది మరింత దిగవకు వచ్చేసరికి త్రిశూలీ నదిగా పిలుస్తారు. ఈ క్రమంలో త్రిశూలీ నది నేపాల్‌లోని దేవఘాట్ వద్ద కాళీ గండకి నదిలో కలిసి నారాయణి నదిగా భారత్‌లోకి (బిహార్) ప్రవేశిస్తుంది. భారత్‌లో దీన్ని గండక్ నదిగా పిలుస్తారు. ఇది బిహార్, యూపీల మధ్య సరిహద్దుమీదుగా ప్రవహిస్తూ అంతిమంగా గంగా నదిలో కలుస్తుంది.

# అమెరికా ఏకపక్ష ఆంక్షలకు వ్యతిరేకం

## ఇరాన్‌తో సంబంధాలపై చైనా స్పష్టీకరణ

ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు మరింత కఠినతరం అవుతున్న వేళ చైనా కీలక హెచ్చరిక చేసింది. ఇరాన్‌తో తమ దేశానికి ఉన్న సంబంధాల్లో అమెరికా జోక్యం కుదరదని బీజింగ్ స్పష్టం చేసింది. తమ సార్వభౌమ హక్కులు, చట్టబద్ధమైన ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. అమెరికా విధిస్తున్న ఏకపక్ష ఆంక్షలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆ దేశ విదేశాంగ శాఖ పేర్కొంది. ఇరాన్‌తో చట్టబద్ధమైన వాణిజ్య, ఆర్థిక సంబంధాలను కొనసాగించడం తమ హక్కు అని స్పష్టం చేసింది. ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని పెంచేందుకు అమెరికా ప్రభుత్వం ఆంక్షలను మరింత కఠినతరం చేస్తోంది. ఇరాన్‌తో వ్యాపారం చేసే సంస్థలు, దేశాలపై కూడా ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం ఉందని అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. ఇరాన్ చమురు ఎగుమతులను అడ్డుకోవడం ద్వారా ఆ దేశానికి వచ్చే ఆదాయాన్ని తగ్గించడం అమెరికా వ్యూహంలో కీలకంగా మారింది. అయితే ఈ విషయంలో చైనా పాత్ర అత్యంత కీలకం. ఇరాన్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో ఒకటి. ముఖ్యంగా ఇరాన్ చమురు ఎగుమతులకు చైనా ప్రధాన మార్కెట్‌గా ఉంది. ఇరాన్ విషయంలో అమెరికా చర్యలను చైనా బహిరంగంగా వ్యతిరేకించడం వల్ల ఇప్పటికే అనేక అంశాల్లో విభేదాలు ఉన్న రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌తో వ్యాపారం చేస్తున్న చైనా కంపెనీలు లేదా ఆర్థిక సంస్థలపై అమెరికా ఆంక్షలు విధిస్తే.. బీజింగ్ కూడా ప్రతిచర్యలకు దిగే అవకాశం కనబడుతోంది. ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరి చేయాలని అమెరికా ప్రయత్నిస్తున్న సమయంలో చైనా అడ్డుగా నిలిచింది. ముఖ్యంగా ఇంధన రంగంలో ఇరాన్, చైనా మధ్య సంబంధాలు అమెరికా ఆంక్షల వ్యూహానికి పెద్ద సవాలుగా మారాయి.





# బీజేపీ, మోదీపై వ్యతిరేకతతోనే ఆరెస్సెస్ చీఫ్ పర్యటనకు మోకాలడ్డు

## మేయర్ జోహ్రాన్ మమ్దానీపై విరుచుకుపడిన అమెరికన్ సింగర్ మేరీ మిల్బెన్

న్యూయార్క్‌లో జరగనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. మమ్దానీ, ఆయనతో ఉన్నవారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29న జరగనున్న కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ప్రసంగించనున్నారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమెరికన్ హిందూ సమాజాన్ని ఒకతాటి పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంపై న్యూయార్క్ నగర మేయర్ మమ్దానీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమెరికా ఇప్పటివరకు బహుళత్వం, లౌకిక విలువలు, ప్రతి ఒక్కరికీ స్థానం ఉన్న దేశంగా ఉందని, ఇలాంటి విలువలకు భిన్నంగా ఒక వర్గాన్ని సమీకరించే ధోరణి పెరగడం తనకు ఆందోళన కలిగిస్తోందని మమ్దానీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న కార్యక్రమాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. అయితే ఇది ప్రైవేట్ కార్యక్రమం కావడంతో దాన్ని రద్దు చేసే చట్టపరమైన అధికారం తనకు ఉందో లేదో తెలియదని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన మమ్దానీపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ విమర్శలు గుప్పించారు. మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు కావాలంటే డబ్బు సమీకరించి తమ సొంత ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. మోదీ వ్యతిరేకతతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమం తనకు నచ్చిందని, భారత్‌లో మత స్వేచ్ఛపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు మిల్బెన్ తెలిపారు.



# ఎల్‌నినోతో వేడెక్కుతున్న సముద్రాలు

ప్రపంచవ్యాప్తంగా సముద్రాలు మునుపెన్నడూ లేనంతస్థాయిలో వేడెక్కిపోతున్నాయి. యూరోపియన్ కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ వివరాల ప్రకారం.. 2024 మార్చిలో ధ్రువ ప్రాంతాలు మినహా ప్రపంచవ్యాప్తంగా మిగతాచోట్ల సముద్రాల ఉపరితల సగటు ఉష్ణోగ్రతలు 21.09 డిగ్రీలుగా నమోదు కాగా.. ఈ ఏడాది జూలైలో ఆ రికార్డు బద్దలైంది. సముద్రాల సగటు ఉపరితల ఉష్ణోగ్రతలు 21.1 డిగ్రీలకు చేరుకున్నాయి. తేడా కొద్దిగానే అనిపిస్తున్నప్పటికీ.. ఈ ఉష్ణోగ్రతలు నమోదైన సమయమే ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే.. సాధారణంగా దక్షిణార్ధ గోళంలో మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు గరిష్ఠస్థాయికి చేరుకుంటాయి. కానీ.. ఈ సారి జూలైనెలలోనే గరిష్ఠస్థాయులకు చేరుకోవడం గమనార్హం. మానవ తప్పిదాల వల్ల ఏర్పడి, వాతావరణ మార్పుల కారణంగా బలపడుతున్న 'ఎల్‌నినో'యే సముద్రాల సలసలకు కారణమని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

# ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్

# బ్యాటింగ్‌లో టాప్-10లో రిషభ్ పంత్

**బౌలింగ్‌లో అగ్రస్థానంలో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్**

ఐసీసీ తాజాగా టెస్టు ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బౌలింగ్ విభాగంలో అగ్ర స్థానంలో కొనసాగిన భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా రెండో స్థానానికి పడిపోయాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 872 పాయింట్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం బుమ్రా (862), మ్యాట్ హెన్రీ (861) తదుపరి స్థానాల్లో నిలిచారు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ (807) ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 4వ ర్యాంక్ సాధించాడు.

బ్యాటింగ్ విభాగంలో భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ 6 స్థానాలు ఎగబాకి 711 పాయింట్లతో 7వ ర్యాంకుకు చేరుకోగా, కేఎల్ రాహుల్ 30వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారగా, శుభ్‌మన్ గిల్ 8వ స్థానంలో నిలిచాడు. టాప్-10లో భారత్ నుంచి ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. జో రూట్, హ్యారీ బ్రూక్, స్టీవ్ స్మిత్



వరుసగా అగ్రస్థానాల్లో కొనసాగుతున్నారు. టెస్ట్ ఆల్ రౌండర్ల విభాగంలో భారత స్టార్ రవీంద్ర జడేజా (428 పాయింట్లు) తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# యువ క్రికెటర్లపై కఠిన చర్యలు తీసుకోండి

**ఐసీసీ, బీసీసీఐలకు మంజ్రేకర్ సూచన**



టీమిండియా యువ క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ వ్యవహార శైలిపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ తీవ్రంగా స్పందించాడు. 'ఇండియా-ఎ తరపున ఆడేటప్పుడు వైభవ్ సూర్యవంశీ, తాజాగా యశస్వి జైస్వాల్.. వీరి ప్రవర్తన అస్సలు బాలేదు. ఐసీసీ, బీసీసీఐ వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే.. అలాంటి పని మళ్లీ చేయడానికి వారిని ప్రోత్సహించినట్లే అవుతుంది. ఇది ఆటకు మాత్రమే కాదు.. యువ క్రికెటర్ల భవిష్యత్తుకు కూడా మంచిది కాదు' అని సంజయ్ మంజ్రేకర్ ఐసీసీ, బీసీసీఐలను 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టాడు.

**అసలు గొడవ ఏంటంటే..?**

కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక బౌలర్ అసిత ఫెర్నాండో మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇద్దరి మధ్య ముఖాముఖిగా మాటల యుద్ధం జరిగింది. ఇదే సమయంలో జైస్వాల్ హెల్మెట్ అసితకు తగిలింది. పరిస్థితి చేయిదాటి పోతుండటంతో సహచర ప్లేయర్లు, అంపైర్లు జోక్యం చేసుకుని వారిద్దరినీ దూరంగా తీసుకెళ్లారు. దీనిపై ఐసీసీ క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకుంది. ఇద్దరి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోతతో పాటు తలొక డీమెరిట్ పాయింట్ విధించింది. కాగా గత జూన్‌లో శ్రీలంక-ఎతో భారత్-ఎ జట్టు ట్రై సిరీస్ ఆడింది. వైభవ్ సూర్యవంశీ ఔటైన తర్వాత.. డకౌట్‌కు వెళ్తుంటే శ్రీలంక ప్లేయర్ విషేన్ హలమ్ ఏవో వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన వైభవ్.. వెనక్కి వచ్చి దీటుగా బదులిచ్చాడు. ఒకరిపైకి మరొకరు దూసుకెళ్లినంత పనైంది. అయితే వైభవ్‌తో పాటు లంక ప్లేయర్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

# రెడ్ కార్పెట్‌పై ఘన స్వాగతం

**- సిగ్గుపడిన టెన్నిస్ దిగ్గజం ఫెదరర్**



టెన్నిస్ స్టార్ రోజర్ ఫెదరర్ దశాబ్దాల పాటు లక్షలాది మంది అభిమానుల మధ్య, వారి అరుపులతో మార్మోగిన స్టేడియాల్లో గడిపాడు. అలాంటి వ్యక్తి న్యూయార్క్ నగర వీధిలో ఒక సాధారణ వ్యక్తిలా పర్యటిస్తున్నాడు. ఈ క్రమంలో తాజాగా అనుకోని అతిథి ఒకరు అకస్మాత్తుగా రెడ్ కార్పెట్‌తో పలికిన ఘన స్వాగతానికి ఫెదరర్ సిగ్గుపడిపోయాడు. ఈ టెన్నిస్ దిగ్గజం ఇచ్చిన క్యూట్ రియాక్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

ప్రముఖ వైరల్ కంటెంట్ క్రియేటర్, 'రెడ్ కార్పెట్ మనిషి'గా గుర్తింపు పొందిన ఆండ్రూ వే.. రోజర్ ఫెదరర్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. సాధారణంగా ఆండ్రూ వే ప్రపంచవ్యాప్తంగా వివిధ నగరాల్లో ప్రముఖులకు, సాధారణ వ్యక్తులు వెళ్లే మార్గంలో తన ట్రేడ్‌మార్క్ ఎర్రటి తివాచీని పరిచి వారిని ఆశ్చర్యానికి గురిచేస్తాడు. అంతేకాక వారికి కొద్దిసేపు సెలబ్రిటీ అనుభూతిని పంచడం ఆండ్రూ వే ప్రత్యేకత. ఇందులో భాగంగానే ఫెదరర్‌కు ఎదురుగా వెళ్లి... అకస్మాత్తుగా రెడ్ కార్పెట్ పరిచాడు.

కోట్లాది మంది అభిమానుల ముందు ఎన్నో మ్యాచ్‌లు ఆడిన ఫెదరర్.. ఈ చిన్న సర్‌ప్రైజ్‌కు మాత్రం కాస్త సిగ్గుపడ్డాడు. క్యాజువల్ హుడీ, తెల్లటి స్నీకర్స్ ధరించి చిరునవ్వుతో ఆ తివాచీపై నడుస్తూ అభిమానులకు అభివాదం చేశాడు. చివరగా తనకు సర్‌ప్రైజ్ ఇచ్చిన ఆండ్రూ వేతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్ కావడంతో అతడి అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. 20 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్స్ సాధించిన ఫెదరర్ 2022లో ప్రొఫెషనల్ టెన్నిస్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

# వర్షం అంతరాయం



**భారత్-శ్రీలంక రెండో టెస్టు: నాలుగో రోజు ముగిసిన ఆట**

కొలంబో వేదికగా భారత్-శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసింది. వర్షం అంతరాయం కలిగించడంతో ముందే ఆటను నిలిపేయాల్సి వచ్చింది. మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచారు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఫాలో ఆన్‌లో శ్రీలంక స్కోర్ 229/6. క్రీజులో కేషారా నువాంత(31), సోనాల్ దినుశా(7) కొనసాగుతున్నారు. భారత్ కంటే శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఓవర్‌నైట్ 265/8 స్కోరుతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన శ్రీలంక.. మరో 25 పరుగులు జోడించి 290 పరుగులకు ఆలౌటైంది. దీంతో లంకతో భారత్ ఫాలో ఆన్ ఆడించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 503/9 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 2, ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్, సారాంశ్ జైన్, జడేజా తలొక వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో భారత్ విజయావకాశాలు వాతావరణంపై ఆధారపడి ఉన్నాయి. గురువారం వరుణుడు కరుణించి ఆటకు అంతరాయం కలిగించకపోతే టీమిండియా విజయం సాధించడం ఖాయమే.

# ఫిట్‌గా ఉన్నారు... మళ్లీ క్రికెట్‌లోకి వస్తారా

**- జయసూర్యతో సూర్యకుమార్**



భారత మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొలంబో వెళ్లాడు. అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ క్రమంలో శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జయసూర్య కూడా అదే ఈవెంట్‌కు హాజరయ్యాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ లంక సూర్యను కలిశాడు. వారి మధ్య చిన్నపాటి సంభాషణ జరిగింది. ఆ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 'హాయ్ సర్.. మీరు చాలా ఫిట్‌గా కనిపిస్తున్నారు. ఏంటి.. క్రికెట్‌లోకి పునరాగమనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారా?. వంద శాతం ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నారు' అని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. దీనికి సనత్ జయసూర్య నవ్వుతూ అలాంటిదేమీ లేనట్లుగా ప్రతిస్పందించాడు. ఈ స్టార్ క్రికెటర్ల మధ్య జరిగిన ఈ సంభాషణ వీడియో ఇరుదేశాల క్రికెట్ అభిమానుల మనసు గెలిచింది. ప్రస్తుతం శ్రీలంకలో భారత్ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సంగతి తెలిసిందే.

2026 టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన సూర్యకుమార్ బ్యాటింగ్‌లో పేలవ ప్రదర్శనతో అనేక విమర్శలు ఎదుర్కొన్నాడు. అంతేకాక ఇదే కారణంగా ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీ20 కెప్టెన్సీ కోల్పోయాడు. అంతేకాక ఏకంగా జట్టులోనే స్థానం కోల్పోయాడు. ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌కు సూర్య కుమార్ స్థానంలో శ్రేయాస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది.

# వచ్చే నెల 18న బీసీసీఐ వార్షిక సాధారణ సమావేశం

**అదే రోజు ఎన్నికలు**

ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వార్షిక సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 18న ముంబై వేదికగా జరగనుంది. అదే రోజున బీసీసీఐ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరుపై విశ్లేషణతో పాటు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఎన్నికల నిర్వహణ షెడ్యూలు ఇదే: ప్రతినిధుల ఎంపికకు ఆగస్టు 31 వరకు గడువు ఇవ్వగా ముసాయిదా ఓటర్ల జాబితాను సెప్టెంబరు 1న విడుదల చేస్తారు. సెప్టెంబరు 9, 10 తేదీల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 12వ తేదీన అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసి, ఆ రోజే పోలింగ్ నిర్వహిస్తారు. 18న ఫలితాలు వెల్లడిస్తారు.

ఐపీఎల్, ఐసీసీ: ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లోకి ఇద్దరు కొత్త ప్రతినిధులను నియమించడంపై సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఐసీసీలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే వ్యక్తి పేరును ఖరారు చేయనున్నారు. అండమాన్, నికోబార్ క్రికెట్ సంఘాలకు బీసీసీఐ అసోసియేట్ మెంబర్‌షిప్ ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఇది అక్కడ క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడనుంది.

చైతన్య రథం
సినిమా
గురువారం 27 ఆగస్టు 2026 X

# 'టాక్సిక్'పై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు

## బెంగళూరు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు




బెంగళూరు: పాన్ ఇండియా స్టార్ యాష్ కథా నాయకుడిగా నటించిన తాజా యాక్షన్ చిత్రం 'టాక్సిక్' ప్రేక్షకుల ముందుకొచ్చింది. కాగా ఈ సినిమాపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలు,కించపరిచే వ్యాఖ్యలపై బెంగ ళూరు కోర్టు తీవ్రంగా స్పందించింది. సినిమాకు వ్యతిరేకంగా తప్పుడు వార్తలు, పరువు నష్టంకలిగించే కంటెంట్‌ను ప్రచు రించడం, షేర్ చేయడాన్ని నిషేధిస్తూ అద నపు సిటీ సివిల్ అండ్ సెషన్స్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చిత్ర నిర్మాణ సంస్థ 'కేవీఎన్ ప్రొడక్షన్స్' దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈఆదేశాలిచ్చింది.

**కోర్టు ఆదేశాల వివరాలు:**

సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' (ట్విట్టర్) సంస్థతో పాటు ఉద్దేశపూర్వకం గా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కోర్టు ఆంక్షలు విధించింది. సినిమాకు సంబంధించి ఎలాంటి అసత్య వార్తలను, పరువు నష్టం కలిగించే అంశాలను ఏ మీడియాలోనూ పోస్ట్ చేయడం, స్ట్రీమింగ్ చేయడం లేదా షేర్ చేయడం వంటివి చేయకూడదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులు తదుపరి విచారణ జరిగే సెప్టెంబరు 28 వరకు అమల్లో ఉంటాయని కోర్టు తెలిపింది. ఈ ఉత్తర్వులను ఇతర ప్రయోజనాల కోసం వాడుకోకూడదని, కోర్టు విధించిన షరతులను ఉల్లంఘిస్తే ముందస్తు నోటీసులు లేకుండానే వీటిని రద్దు చేస్తామని న్యాయస్థానం హెచ్చరించింది.




# కూతురి కోసం తల్లి పోరాటం...

## తాప్సీ 'గాంధారి' ట్రైలర్ విడుదల

ప్రముఖ బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా యాక్షన్‌థ్రిల్లర్ చిత్రం 'గాంధారి'. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎమోషనల్ డ్రామా చిత్రం సెప్టెంబరు 3 నుంచి నేరుగా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. దీన్ని చూస్తుంటే... ఈ చిత్రంలో తాప్సీ అంధురాలైన తల్లి పాత్రలో నటిస్తోంది. కిడ్నాప్‌కు గురైన తన కుమార్తెను కాపాడుకోవడానికి ఒక తల్లి ఎలాంటి ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంది, చైల్డ్ ట్రాఫికింగ్ మాఫియాపై ఎలా పోరాటం సాగించింది అనే కోణంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఇష్వాక్ సింగ్ గోకుల్ పాత్రలో, జతిన్ సర్నా పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. వీరితో పాటు స్వస్తిక ముఖర్జీ, మితా వశిష్ట్, ఛాయా కదం తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దేవాశిష్ మఖీజా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా కనిక ధిల్లాన్ కథను అందించి 'కథా పిక్చర్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

# 'అర్జున్ రెడ్డి'కి ఎక్స్‌టెండెడ్ వెర్షన్

## సందీప్ రెడ్డి వంగా కీలక ప్రకటన



టాలీవుడ్ చరిత్రలో సంచలనం సృష్టించి కల్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'అర్జున్ రెడ్డి' సినిమా మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలై వచ్చే ఏడాది పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా దీనికి సంబంధించిన ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌ను ప్రేక్షకులకు అందించనున్నట్లు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రకటించారు. ఇటీవలే జరిగిన 'రోమాంచకం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వేడుకలో పాల్గొన్న ఆయన ఈ విషయాలను అభిమానులతో పంచుకున్నారు.

విజయ్ దేవరకొండ హీరోగా, షాలినిపాండే హీరోయిన్‌గా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కిన 'అర్జున్ రెడ్డి' యువతను విపరీతంగా ఆకట్టుకోవడమే కాకుండా టాలీవుడ్ ట్రెండ్‌ను పూర్తిగా మార్చివేసింది. ఈ సినిమా వచ్చే ఏడాదితో పదేళ్లు పూర్తిచేసుకోనుంది. అయితే ఈ సందర్భంగా థియేటర్లలో రీ-రిలీజ్ చేయాలని తాము ఆలోచిస్తున్నట్లు సందీప్ తెలిపారు. అంతే కాకుండా కేవలం సాధారణ రీ-రిలీజ్ కాకుండా అభిమానులను అలరించేలా ఒక ప్రత్యేకమైన ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

ఈ ప్రాజెక్ట్ గురించి సందీప్ మాట్లాడుతూ... నేను, విజయ్ దేవరకొండ కలిసి 'అర్జున్ రెడ్డి' సినిమాను దాని 10వ వార్షికోత్సవం సందర్భంగా ఒక ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌తో తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. దీనికోసం విజయ్ దేవరకొండ కేవలం 2 నుంచి 3 రోజులు డబ్బింగ్ చెప్పాల్సి ఉంటుంది. కానీ నేను మాత్రం కూర్చుని సుమారు 15 నుంచి 20 రోజులు దీనిపై ప్రత్యేకంగా పని చేయాల్సి ఉంది అని సందీప్ రెడ్డి వంగా వివరించారు. దర్శకుడిగా తాను ఈ వెర్షన్ కోసం అదనపు సీన్లు, మరింత కంటెంట్‌ను జోడించే పనిలో నిమగ్నం కానున్నట్లు స్పష్టం చేయడంతో సినిమా ప్రియుల్లో, విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెరిగిపోయాయి.

# పక్కనే రజినీకాంత్..

# విమానంలో కయాదు లోహర్‌కు సర్‌ప్రైజ్




రీల్ లైఫ్‌లో, రియల్ లైఫ్‌లో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచే స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్. తలైవాతో ఒక్క ఫొటో దిగితే చాలనుకునేవారు కోట్లల్లో ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. అనుకోకుండా ఎవరి కైనా సూపర్‌స్టార్ రజినీకాంత్‌ను కలిసే అవకాశమొస్తే ఎలా ఉంటుంది.. ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పడం కష్టమే. ఇప్పుడలాంటి అరుదైన సందర్భాన్నే సెలబ్రేట్ చేసుకుంటోంది కయాద్ లోహర్. అల్లూరి, ఫంకీ సినిమాలతో పాటు డబ్బింగ్ సినిమాలతో తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కయాదు లోహర్. ఈ బ్యూటీ బుక్ చేసుకున్న విమానంలో పక్క సీటు రజినీకాంత్‌దే. అవును ఫ్లైట్‌లోకి వెళ్లిన తర్వాత రజినీకాంత్‌ను చూసి ఆశ్చర్యపోవడం కయాదు లోహర్ వంతైంది. తలైవాతో సెల్ఫీ దిగిన ఈ బ్యూటీ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ తన ఎక్జయిట్‌మెంట్‌ను షేర్ చేసుకుంది.

నేను ఇంకా కలగంటున్నాననే అనిపిస్తోంది.. ఆయనకు వీరాభిమాని గా ఉండటం నుంచి అనుకోకుండా ఓ విమాన ప్రయాణంలో రజినీకాంత్ సార్ పక్కనే కూర్చునే చాన్స్ దక్కడం వరకు.. ఇది నిజంగా జరిగిందంటే నేను ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. రజినీ సార్‌ను చూడగానే నా మదిలో సుందరి పాట మోగడం మొదలైంది. దీంతో నేను ఓ అద్భుతమైన లోకంలో విహరిస్తున్నట్టు గా అనిపించింది. ఈ రోజు కల సార్థకమైంది. ఏదో ఒక రోజు నేను ఆయనతో కలిసి నటించే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నానం టూ ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చింది. ఇప్పుడీ స్టిల్‌నెట్టింట వైరల్ అవుతోంది. రాబోయే రోజుల్లో కయాదు లోహర్, తలైవా కాంబోలో ఏదైనా సినిమా వస్తుందా అనేది చూడాలి మరి.

# నక్షత్రకు ధనుష్ ప్రశంసలు




ఇరుముడి సినిమా బాక్సాఫీస్ వద్ద సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళ్తోంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ సినిమాకు కథ, నటీనటుల పెర్ఫార్మెన్స్‌తో పాటు భావోద్వేగ సన్నివేశా లు కూడా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పా న్స్‌ను అందుకుంటున్నాయి. ముఖ్యంగా రవితేజతో పాటు ఆయన కూతురు పాత్రలో నటించిన బాలనటి బేబీ నక్షత్ర నటన సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సినిమా సక్సెస్ మీట్ తర్వాత డైరెక్టర్ శివ నిర్వాణ ఏర్పాటు చేసిన ఓ స్పెషల్ వీడియో కాల్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తి రేకెత్తిస్తోంది. నేషనల్ అవార్డ్ విన్నర్ ధనుష్‌తో బేబీ నక్షత్రకు మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారి యాక్టింగ్‌ను చూసిన ధనుష్ ఆమె టాలెంట్‌ను ప్రత్యేకంగా అభి నందించారు. నక్షత్ర కూడా ఈ అరుదైన సందర్భాన్ని సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఈ వీడియోలో ధనుష్ చెప్పిన మాటలు నక్షత్రకు మరింత ప్రత్యేకంగా మారాయి.ఫ్యూచర్‌లో ఇద్దరూ కలిసినప్పుడు ఆమె దగ్గరనుంచి యాక్టింగ్ నేర్చుకోవాలని ఉందంటూ సరదాగా చెప్పిన ధనుష్.. నక్షత్ర పెర్ఫార్మెన్స్‌పై ప్రశంసలు కురిపించారు. కెరీర్‌లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. దీంతో ఈ వీడియో అభిమానుల్లో విపరీతమైన ఆసక్తి సొంతం చేసుకుంది.




## "ఇడుపు కాయితం" నుంచి

## 'శ్రీలత సాంగ్' ప్రోమో రిలీజ్

ప్రముఖ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా "ఇడుపు కాయితం". ఇందులో తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తోంది. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్‌టైనింగ్ డ్రామాగా "ఇడుపు కాయితం" సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు. హీరో ప్రియదర్శి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయనకు బర్త్‌డే విషెస్ చెప్తూ... 'శ్రీలత సాంగ్..' ప్రోమో రిలీజ్ చేశారు. కొత్తగా పెళ్లయిన జంట శ్రీలత, శ్రీనివాస్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్‌గా ఈ పాటను చిత్రీకరించారు. 'ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, శ్రీలత శ్రీలత శ్రీలత ఈ శ్రీనివాసుడే నీ జత' అని ఆకట్టుకునేలా సాగుతుంది. త్వరలో ఈ పాట ఫుల్ వెర్షన్ రిలీజ్ చేయనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మంచి మెలోడీ ట్యూన్‌తో ఈ పాటను బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశారు.